RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :225 ఆదివారం , డిసెంబర్ 7, 2025, పేజీలు -20 వెల :5/-



# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

●కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం ●ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన ●కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ●దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం ●పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం ●దేవరకొండ సభలో సిఎం రేవంత్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం -మిగతా2లో





# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

## హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, -మిగతా2లో

# డిప్యూటి సిఎం భట్టితో సినీ ప్రముఖుల భేటీ

## తెలంగాణ రైజింగ్‌పై చిరు,నాగ్‌లతో చర్చ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సినీ నటులు చిరంజీవి, నాగార్జునలతో పాటు పలువురు ప్రముఖులు శనివారం ప్రజాభవన్‌లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై భట్టితో చర్చించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని వారిని భట్టి విక్రమార్క ఆహ్వానించారు. తప్పకుండా వస్తామని చిరంజీవి, నాగార్జున చెప్పినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న -మిగతా2లో



# అంబేడ్కర్‌కు సిఎం రేవంత్ నివాళి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు సిఎం రేవంత్ ఘనంగా నివాళి అర్పించారు. అండేడ్కర్ వర్ధంతి సందర్భంగా.. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్



-రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
-విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
-8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
-మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ -మిగతా2లో

# రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి



కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా ఉస్మానియా
అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
10న ఓయూను సందర్శించనున్న సిఎం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో -మిగతా2లో

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

ఏరియల్ సర్వే నిర్వహించిన సిఎం రేవంత్



# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

♦ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా
♦కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
♦రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ -2లో

# విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

## మానవతా సంక్షోభం నెలకొందని పిల్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**



ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెల కొన్న సంక్షోభంపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా -మిగతా2లో

# పెరుగుతున్న చలి తీవ్రత

## పెరుగుతున్న చలి తీవ్రత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు.గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు-మిగతా12లో

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నితీశ్ కుమార్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**



బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో, ఆయన పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించి, తమ జాబితాలో చేర్చింది.ఈ మేరకు సదరు సంస్థ నితీశ్ కుమార్‌కు -మిగతా12లో

# వెనిజులా లక్ష్యంగా అమెరికా దాడులు

## మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వెనిజులా లక్ష్యంగా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపైఅంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత-మిగతా12లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

-మొదటిపేజీ తరువాయి: హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

## రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి: ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన డిజైన్ నమూనాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారి సలహాలు స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓయూ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిహ్నాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను సంరక్షించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఓయూ అభివృద్ధికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ నెల10న తాను ఓయూను సందర్శిస్తానని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

-మొదటిపేజీ తరువాయి: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

## విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

-మొదటిపేజీ తరువాయి: విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.

## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

## తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

-మొదటిపేజీ తరువాయి: గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు.డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

## డిప్యూటి సిఎం భట్టితో సినీ ప్రముఖుల భేటీ

-మొదటిపేజీ తరువాయి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ జరగనుంది. సినీ రంగంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో తెలంగాణను మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం.. ఈ నెల 9న జరిగే సదస్సులో 'వన్ కంట్రీ - మెనీ సినిమాస్' పేరుతో ప్యానల్ డిస్కషన్స్ చేయాలని నిర్ణయించింది. ఈ చర్చలో ప్రముఖ దర్శకుడు సుకుమార్‌తో పాటు బాలీవుడ్ నటీనటులు జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ దంపతులు, అర్జున్ కపూర్, అనిరుధ్ రాయ్, పార్వతీ గోయెల్, అసిఫ్ అలీ, ప్రియదర్శన్‌లు పాల్గొంటారు. పలువురు నిర్మాతలు, దర్శకులు, ఓటీటీ సంస్థల ప్రతినిధులు, ఇతర సినీ ప్రముఖులు హాజరై తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుంటారు. ఫిల్మ్ ఇన్ తెలంగాణ పేరుతో సినిమాల నిర్మాణం, చిత్రీకరణ లొకేషన్లు సహా సదుపాయల కల్పనపై చర్చించనున్నారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్ అనేది ఒక ఎకానిమిక్ సమ్మిట్ అని వివరించారు. ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైసింగ్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ అంత కలిసి కూర్చొని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 1:30 నిమిషాలకు తెలంగాణ రైసింగ్ సమ్మిట్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో వివిధ దేశాల నుంచి వచ్చే ప్రముఖ ఎకానమిస్ట్‌లు ప్రసంగిస్తారని తెలిపారు.అలాగే తనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని వివరించారు. ఆయా డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన కార్యక్రమాలను మంత్రులు చూసుకుంటారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో అనేక మంది ఎక్స్‌పర్ట్స్ పాల్గొంటారని వివరించారు. 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు క్లోసింగ్ సెర్మనీ ఉంటుందని తెలిపారు. ఈ సెర్మనీలో ఎవరెవరు పాల్గొంటారనే విషయాన్ని ఓ ప్రకటన ద్వారా మళ్లీ తెలియచేస్తామని తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 డెలిగేట్స్ వస్తున్నారని వివరించారు. అమెరికా నుంచే 46మంది ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌కు తెలుగు రాష్టాల్లోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. స్వయంగా అధికారులు వెళ్లి ఆఫీషియల్‌గా పిలుస్తారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

-మొదటిపేజీ తరువాయి: ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండల కేంద్రంలో స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప) వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ డీకే అరుణ,గద్వాల జిల్లా బీజేపీ యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ప్రజలు సుభిక్షంగా ఉండి.. వృద్ధి సాధించాలని కోరుకున్నాను. ఆలయ అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం ప్రసాద్ స్కీం కింద ప్రపోజల్ పంపాలని ఎండోమెంట్ అధికారులకు గతంలో సూచించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు పంపమని తెలిపారు. మరోసారి గద్వాల ప్రజలకు తిమ్మప్ప స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర(తిమ్మప్ప) వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ డీకే అరుణ,గద్వాల జిల్లా బీజేపీ యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ప్రపోజల్ పంపాల్సి ఉంది. కేంద్రానికి ప్రపోజల్ అందగానే.. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆలయాభివృద్ధికి నిధులు అందేలా తప్పక కృషి చేస్తాను. మరోసారి గద్వాల ప్రజలకు తిమ్మప్ప బ్రహ్మోత్సవాల శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బండల పద్మావతి వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్రరెడ్డి,మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ దామ



నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణం రాజు , మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి,రఘు గౌడ్, దామ వెంకటేష్, రెడ్డప్ప, లక్ష్మీ నారాయణ , నరసింహులు, వీరన్న గౌడ్, మల్దకల్ మండల నాయకులు తదితరులు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

- ప్రజా పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం..
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం..
- పాత, కొత్త తేడా లేకుండా నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలి..
- రంగాపురం, ఇస్సిపేట, ములుకలపల్లి, పిడిసిల్ల గ్రామాలల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జీఎస్సార్.

జయశంకర్‌భూపాలపల్లి జిల్లా ప్రతినిది తెలంగాణపత్రిక(డిసెంబర్6)

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, ప్రజా పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండలం రంగాపురం, ఇస్సిపేట, ములుకలపల్లి, పిడిసిల్ల



గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామాల్లో నాయకులు పాత, కొత్త



తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రెండేళ్లలో భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పనులను చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# జన్నారంలో ఏకమై... సాహెబ్ డా. అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 06:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని, జన్నారం మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై తమ గౌరవాన్ని ప్రకటించడం విశేషం.

**సమరస భావంతో నివాళి**

మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం నుంచే సందడి నెలకొంది. అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు, విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలంకరించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు ముందుగా విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి తమ నివాళులర్పించారు. అనంతరం, మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తరలివచ్చి, డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహానికి నివాళులర్పించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు ఒకే



వేదికపైకి వచ్చి ఈ మహనీయుడికి నివాళులర్పించడం ద్వారా మండలంలో సమరస భావాన్ని చాటారు.

**సామాజిక న్యాయ పోరాట స్ఫూర్తి**

ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, ఆయన భారతదేశానికి ఆస్తి అని కొనియాడారు. "ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఘనత బాబాసాహెబ్‌కే దక్కుతుంది. ఆయన చూపిన సామాజిక న్యాయం, సమానత్వం సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటించాలి," అని వారు ఉద్ఘాటించారు. దేశంలో ఆర్థిక అసమానతలు, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి ఆయన చేసిన పోరాటాన్ని నాయకులు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు



మాట్లాడుతూ, నేటి యువత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను, ఆయన రాసిన 'విద్య, ఐక్యత, పోరాటం' అనే నినాదాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులతో పాటు, మండలంలోని ప్రముఖ రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, దళిత హక్కుల పోరాట సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అంబేద్కర్ సంఘం నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

### అంబేద్కర్ గారికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని డిసిసి భవన్, అంబేద్కర్ కూడలి వద్ద నివాళులు ఘటించి,

# రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే లు, డిసిసి అధ్యక్షులు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 6

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు 69 వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు, KUDA చైర్మన్, డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గార్లతో కలిసి హనుమకొండ డీసీసీ భవన్ లో అంబేద్కర్ చిత్రానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అంబేద్కర్ జీవిత పోరాటం ప్రతి పౌరుడికి మార్గదర్శకం. ఆయన రచించిన రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే



విలువలను దేశానికి అందించింది. ఈ విలువలను కాపాడడం మనందరి బాధ్యత. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా పని చేయడం అంబేద్కర్ చూపిన దారిలో నడిచే నిజమైన గౌరవం అని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్





ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు విజయశ్రీ రాజాలీ, మామిండ్ల రాజు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు .

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 06.

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను, అంబేద్కర్ యువజన సంఘం గూడూరు మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి కత్తి స్వామి, పింగిలి శ్రీనివాస్, చీదురు వెంకన్న లు మాట్లాడుతూ.. అంబేద్కర్ విశ్వ మానవుడు, ప్రపంచ వ్యాప్తంగా అనగారిన జాతులకు ఆశాదీపం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేటికీ 80 సంవత్సరాలు పూర్తి గావస్తున్నది. అంటే అదొక చరిత్ర అంబేద్కర్ విశ్వసిల్పి ఈ యొక్క కార్యక్రమంలో అరవింద పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, అదేవిధంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా పోటీ చేస్తున్న పార్టీలకు అతీతంగా వార్డు మెంబర్ లు, సర్పంచుల అభ్యర్థులు, వివిధ





పార్టీల కార్యకర్తలు, స్థానిక గూడూరు మండల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ స్వామిని దర్శించుకున్న.గద్వాల జిల్లా ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల పూజిత

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)



జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల్ సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామిని నేడు శనివారం గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల పూజిత సందర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు దేవాలయంలో అర్చనలు నిర్వహిం చారు. అనంతరం న్యాయమూర్తిని శాలువా తో ఘనంగా సత్కరించారు.

# అభివృద్ధి చేస్తా ఆదరించండి..

-తర్నికల్ సర్పంచ్ అభ్యర్థి చెన్ రెడ్డి వరలక్ష్మీ పవన్ కుమార్ రెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు.గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులకు కృషి చేయడం తమ ముఖ్య లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి చెన్ రెడ్డి వరలక్ష్మీ తెలిపారు. ప్రచార కార్యక్రమంలో శ్రీరాం నగర్ ప్రజలు అభ్యర్థిని స్వాగతించారు.తర్నికల్ గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఇంటింటికీ తిరుగుతూ, తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటూ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కచ్చితంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చాను అన్నారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని,గ్రామ సమస్యను పరిష్కరిస్తానని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇస్తున్నారు. మాటతీరు, ప్రజలతో మమేకమయ్యే తీరు యువతతో పాటు భారీ ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ఈసారి సర్పంచ్ వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో అధిక మెజార్టీతో ఎన్నికయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ద

# ప్రచారంలో పాల్గొన్న ఇషరితాబాద్ సర్పంచ్ అభ్యర్థి- బలరాం అనిత

-గ్రామ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చూసుకుంటా





సదాశివపేట,డిసెంబర్ 6, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట మండల పరిధిలోగల ఇషరితాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బలరాం అనిత శనివారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వారికి తెలుపడం జరిగింది.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లేకున్నా పది సంవత్సరాలుగా గ్రామంలో చాలా అభివృద్ధి చేశాను, ఈసారి గెలిపించి ఆశీర్వదిస్తారని అని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నందున టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ ప్రచారంలో వార్డు మెంబర్లు సయ్యద్ ఇర్ఫాన్, మోసిన్, సువర్ణ, బలరాం అనసూజ, బలరాం పాండు, శ్రీనివాస్, సయ్యద్ హాజీ, కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పుట్టినరోజు

-బిఆర్ఎస్ కార్యకర్తలుతలులిఘనంగా నిర్వహించారు



తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం డిసెంబర్ 6

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారి జన్మదినం సందర్భంగా ఈరోజు జోగిపేట పట్టణంలో నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు భారీ బర్త్ డే కేక్ కట్ చేసి ఒక్కరి ఒకరు తినిపించి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా మాజీ ఏఎంసి చైర్మన్ డి బి నాగభూషణం మాజీ ఎంపిపి రామ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత స్థానిక ముద్దు బిడ్డ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జన్మదినం సందర్భంగా ఆయనకు నియోజక వర్గం బిఆర్ఎస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అయనకు భగవంతుడు అయూరారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రజల శ్రేయస్సు కొరకు నియోజక వర్గం అభివృద్ధి కోసం ఆయన మరిన్నీ ఉన్నత పదవులు అధిష్టించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో డి. వీరభద్ర రావు, సార శ్రీధర్, బిర్ల శంకర్, పత్తి వీరేశం, ఆకుల శంకర్, పుర సంతోష్, మోగులయ్య, దాసరి దుర్గేశ్, ఉస.నాగరాజు, శంకర్ రావు, సటికే రాజు, దిలిఫ్ జైన్, యం.డి. గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, పోచయ్య, పరిపూర్ణం, కొడేకల్ నర్సింలు,డి. శివ, జగదీష్ తదితరులు భారీ సంఖ్యలో కార్య కర్తలు పాల్గొన్నారు

# ఎన్నికలకు పోలీసులను సిద్ధం చేయడానికి అల్లర్ల నిరోధక కసరత్తు: ఏసీపీ కల్లూరు



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు అల్లర్ల నిరోధక కసరత్తు రిఫ్రెషర్ కోర్సును వైరా డివిజన్ పోలీసులు నిర్వహించారని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సాయుధ రిజర్వ్, సివిల్ మరియు స్పెషల్ పార్టీ పోలీసులకు సిబ్బందిని సన్నద్ధం చేయడానికి వివిధ కీలకమైన అంశాలైన లాఠీ డ్రిల్స్, మాబ్ కంట్రోల్, స్టోన్ గార్డ్స్, హెల్మెట్లు, టియర్ గ్యాస్ ఆయుధాలు వంటి పరికరాల నిర్వహణపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారని అన్నారు. క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవడానికి పోలింగ్ సమయంలో పోలీసు సిబ్బంది నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చెప్పారు. ఊహించని పరిస్థితులను ఎదుర్కోవడంలో దృష్టి సారించే నిర్మాణాత్మక శిక్షణా/ మాక్ డ్రిల్ గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## రేవూరు 12వ వార్డు అభ్యర్థిగా కొమ్ము మహేష్ (బీటెక్) నామినేషన్ దాఖలు

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 6



సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రేవూరు గ్రామ పంచాయితీ వార్డు ఎన్నికలు, రేవూరు 12వ వార్డు అభ్యర్థిగా కొమ్ము మహేష్ విద్యావంతుడు(బీటెక్) నామినేషన్ దాఖలు, సూర్యాపేట జిల్లా, మేళ్లచెర్వు మండలం, రేవూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 12వ వార్డుకు గాను, కూటమి తరపున వార్డు సభ్యులు అభ్యర్థిగా కొమ్ము మహేష్ (బీటెక్) శుక్రవారం నాడు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా కొమ్ము మహేష్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "12వ వార్డులో నివసిస్తున్న గౌరవనీయ ఓటర్లందరూ నా విజయం కోసం సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రేవూరు గ్రామ పంచాయతీకి నిస్వార్థంగా సేవ చేసే అదృష్టాన్ని నాకు కల్పించాలని అభ్యర్థిస్తున్నాను. వార్డు అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాడు. కొమ్ము మహేష్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ఆయన మద్దతుదారులు పెద్ద కార్యకర్తలు మరియు ఆయన పాల్గొన్నారు. ఈ వార్డు ఎన్నికల్లో కొమ్ము మహేష్ గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## శాంతి భద్రతల పరిరక్షణలో హెూం గార్డ్ ల సేవలు వెలకట్టలేనివి

-జిల్లా ఎస్పి అశోక్ కుమార్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6

63 వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ పరేడ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించి హెూంగార్డ్ ఆఫీసర్స్ నిర్వహించిన పరేడ్ తిలకించారు. హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. హెూం గార్డుల సంక్షేమం కోసం ప్రభుత్వం డ్యూటీ అలవెన్స్ 921 నుండి 1,000 రూపాయలకు పెంపు,ట్రాఫిక్ డ్యూటీలకు 30 శాతం, పోల్యూషన్ హజార్డ్ అలవెన్స్,పరేడ్ అలవెన్స్ 100 నుండి 200 రూపాయలకు పెంపు, సహజ ప్రమాద మరణాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఉంది అని తెలిపారు. జిల్లాలోని అందరూ హెూం గార్డులకు వులెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. హెూం గార్డుల గురించి ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు,కొత్త హెూం గార్డుల నియామకాలు,రాజీవ్ ఆరోగ్యశ్రీ మెడికల్ సదుపాయం విస్తరణ, గృహయోజనలో అర్హులైన హెూం గార్డులకు కేటాయింపు,తాత్కాలిక వైద్య సదుపాయాలు కల్పించారు. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకుల సహకారంతో హెూం గార్డుల కోసం ప్రత్యేక వైద్య బీమా పథకం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, సైదులు, వేణు, రిజర్వ్ ఎస్.ఐ లు, హెూమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం: పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ హెడ్ కోటర్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి హెూంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ చూపిన హెూంగార్డులకు ప్రశంస పత్రాలు అందజేశారు.సాధారణ విధులు మొదలు వరదలు వంటి క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హెూంగార్డుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఎస్బి ఏసీపీ మహేష్, సిఐ రాజిరెడ్డి, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ సురేష్, కామరాజు, సాంబాశివారావు, నాగుల్ మీరా, హెూంగార్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 6

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి స్థానిక తహశీల్దార్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందన్న. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిబంధనలను గౌరవింపబడే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందన్న ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు. ప్రపంచంలో భారతదేశం అగ్ర దేశంగా పరిగణించబడుతుంది అంటే బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఫలితమే అని చెప్పక తప్పదు.భారతదేశంలో మనం అనుభవించే ఫలాలు అవి ఏవైనా అవన్నీ కూడా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఆనాడు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుగుణంగా రాజ్యాంగంలో పొందుపరచడం మన అదృష్టం అని అన్నారు. సమాజంలో వెనుకబాటుతనానికి గురవుతున్న దళితులు, గిరిజనులు అల్ప సంఖ్యాక వర్గాలు, బలహీన వర్గాలు అందరికీ కూడా సామాజిక న్యాయం కల్పింపబడే దిశగా, ప్రత్యేకమైన రిజర్వేషన్ సౌకర్యాలు కల్పింపచేయబడే విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ దూర దృష్టితో పొందుపరచడంతో ఆ ఫలాలు అన్ని పొందగలుగుతున్నాం.అంబేద్కర్ యొక్క ఆలోచనలు గౌరవింపబడే విధంగా మనందరం



కూడా ప్రతిజ్ఞ తీసుకోవాలి. ఈ ప్రతిజ్ఞ మనం నిలబెట్టుకోవడం అంబేద్కర్ పట్ల మనకున్న గౌరవానికి చిహ్నంగా భావించాలి అని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 6, తెలంగాణ పత్రిక

అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలేజీ విద్యార్థులు, ఎన్ సి సి విద్యార్థులకు అవినీతికి వ్యతిరేకంగా ఈ అవగాహన కార్యక్రమం చేపట్టారు.. కాలేజి వైస్ ప్రిన్సిపల్డాక్టర్ ఎస్ రంగరత్నం, కొ-ఆర్డినేటర్ రాజేష్, 3) బీబీఏ కామర్స్ తెలుగు హెచ్ వో డిలు రంజిత, వినయ్ కుమార్, ఎన్ సి సి ఆఫీసర్ రామ స్వామి, ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు.




ఏసీబీ సీఐ వేణు కుమార్, ఎన్ సి సి ప్రోగ్రామ్



ఆఫీసర్లు, ఫ్యాకల్టీ లు, డిగ్రీ విద్యార్థులు ఏసీబీ సిబ్బంది కార్యక్రమములో పాల్గొన్నారు..

# పంచాయితీ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 6, తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నవీపేట్ మండలం అభంగపట్నం, ఎడపల్లి మండలం జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య, సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలకు మినహాయించి, మిగిలిన స్థానాలకు మాత్రమే ఎన్నిక జరపాలని, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తరువాత జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరిపి



ఫలితాలను ప్రకటించాలని, కోరంను సరిచూసుకుని ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలని, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జానకంపేటలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి, ఓటర్లకు వారి ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉందనే వివరాలు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.. అనంతరం కలెక్టర్ ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ లోని రేషన్



దుకాణాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్దిదారులకు సన్న బియ్యం సజావుగా పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్ కు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు..

## పంతులుతండా గ్రామ ప్రజలకు,లావుడ్య చిన్నా అను నేను, మీ సేవలో నిలబడటానికి సర్పంచిగా పోటీ చేస్తున్నాను

అక్కన్నపేట తెలంగాణ పత్రిక.06

మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి, పారదర్శకమైన, నిజాయితీతో కూడిన పాలన అందించడానికి నేను ఈ కింది హామీలతో మీ ముందుకు వస్తున్నాను.

**నా ప్రధాన ఐదు హామీలు:**

**శుభ్రమైన గ్రామం, ఆరోగ్యకరమైన పల్లె:**

ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త తొలగింపు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం.

పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, దోమలు, ఈగలు లేని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడం.

**ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీరు:**

ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా సురక్షితమైన, శుభ్రమైన త్రాగునీటిని సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చేయడం.

వేసవిలో కూడా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం.

**పక్కా రోడ్లు, మెరుగైన రవాణా:**

గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు, అంతర్గత మట్టి రోడ్లను కూడా పక్కా సిమెంట్ రోడ్లుగా మార్చడానికి కృషి చేయడం. రోడ్ల మరమ్మత్తులను తక్షణమే చేపట్టడం.

**విద్య మరియు యువత సాధికారత:**

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయించి, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం. యువత కోసం నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాల కోసం సహాయం అందించడం.

**పారదర్శక పాలన (డబ్బు దుర్వినియోగం ఉండదు):**

ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటం. గ్రామానికి వచ్చిన ప్రతి పైసా లెక్కను గ్రామసభలో ప్రజల ముందు ఉంచడం, ఎటువంటి అవినీతికి తావు ఇవ్వకపోవడం. నన్ను గెలిపిస్తే, నేను కేవలం పాలకుడిగా కాకుండా, మీలో ఒకడిగా, మీ సేవకుడిగా ఉంటానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నాను.




మీ ఆశీస్సులు ఒక్కసారి నా పైన నమ్మకం పెట్టి రాబోయే ఎలక్షన్లలో సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను కాబట్టి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను..

# అంబేద్కర్ కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు



దేవరుప్పుల, డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల కేంద్రం నాని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్, సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి, గ్రామ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, గోలి కృష్ణారెడ్డి, జక్కుల గంగరాజు, నడిదే చల్మారెడ్డి, బుర్ర ప్రభాకర్, రెడ్డిరాజుల యాకన్న, రేగడి సోమన్న, నీలారపు మహేష్, నాతి పూర్ణచందర్, సురేష్, చింత ఉపేందర్, చింత సురేష్, మచ్చ సందీప్, చింత లక్ష్మణ్, మచ్చ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో సిపిఐ పార్టీ వార్డు మెంబర్లను గెలిపించాలని ఓటర్లకు విన్నపం

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 6.



కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ దుబాస్. రాములు, సిపిఐ మండల కార్యదర్శి ఏ.విట్టల్ గౌడ్ కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ..... కోటగిరి మండల కేంద్రంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, రోడ్లు మురికి కాలువలు నిర్మించాలని, అర్హులందరికీ పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. కోటగిరి గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో 2వ. వార్డులో షాకేవార్ శంకర్ – (స్టూల్ గుర్తు), 3వ. వార్డులో కప్ప మొగులవ్వ( గౌను గుర్తు), 5వ.వార్డులో సున్నం భరత్ (స్టూలు గుర్తు), 11వ వార్డులో పి.పవిత్ర (స్టూలు గుర్తు), 13వ. వార్డులో ఎడ్డెడి.సంధ్య –(గౌను గుర్తు), 14వ. వార్డులో బుచ్చమ్మ గారి స్వరూప–(గౌను గుర్తు)లకు ఓటేసి గెలిపించాల్సిందిగా కోరారు. కోటగిరి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బర్ల.మధుకర్ ప్రజా సేవకే అంకితమై పనిచేస్తున్న ఆయన నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేశారని బర్ల మధుకర్ ఫుట్ బాల్ గుర్తుకే ఓటేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు నల్ల గంగాధర్, బర్ల.సునీల్ కుమార్, సోమ.వీరేశం, కప్ప. హనుమాన్లు,సోహెబ్, చెరుకు తోట.సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అమరచింతలో బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

-కెవిపిఎస్ నాయకులుఎస్సీ. శ్యాంసుందర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు జిల్లా అధ్యక్షుడు. ఆర్ ఎన్. రమేష్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి . వెంకటేష్ నివాళులర్పించారు

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 6

అమరచింత మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ దళిత వర్గాల కొరకు అంటరానితనికి వ్యతిరేకంగా మహిళా స్వేచ్ఛ కొరకు కుల నిర్మూలన కొరకు మనస్మృతికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని దేశంలో ఉన్న దళితులపైన మైనార్టీల పైన దాడులు తీవ్రం చేసిందని మణిపూర్లో దళితులపైన హత్యలు అత్యాచారాలు చేయించిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు చతిస్గడ్ లో సహజ వనరుల కొరకు ఆదివాసుల పైన దాడులు చేస్తుందని ఈ దేశంలో ఉన్న సహజ వనరులను అంబానీ ఆదానిలకు మల్టీ నేషనల్ కంపెనీలకు దోచి పెట్టేందుకు ఈ దాడులు చేస్తుందని Nrc Caa వంటి చట్టాలు తీసుకొచ్చి ప్రజల మధ్య కుల మతాల చిచ్చురేపి రాజకీయ పబ్బం గడుపుకునే టందుకు ప్రయత్నిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎస్సి అరుణ్ విజయ్ సునీల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రీసైక్లింగ్‌కు బదులుగా తగలబెట్టే చెత్త . . . ఇస్నాపూర్ డంప్‌యార్డ్ పై ప్రశ్నలు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ శివారు పరిధిలో ఉన్న డంప్ యార్డ్‌లో చెత్త నిర్వహణ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. రీసైక్లింగ్ చేయాల్సిన చెత్తను సరైన విధంగా వర్గీకరించే బదులు డంప్‌యార్డ్‌లోనే అగ్నికి ఆహుతి చేస్తున్నారు. దీనివల్ల భారీగా పొగలు, విష వాయువులు ఎగసిపడుతూ పరిసర గ్రామాల వాతావరణాన్ని తీవ్రంగా కలుషితం చేస్తున్నాయి. డంప్ యార్డ్ నిర్వహణపై గాలికొదిలేసినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖల అధికారుల వైఖరిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను సైన్టిఫిక్‌గా ట్రీట్ చేయాలి, రీసైక్లింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేయాలి అన్న ప్రభుత్వ మార్గదర్శకాలే పట్టించుకోకుండానే డంప్ యార్డ్ నిర్వహణ సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. “పగలు–రాత్రి ఎప్పుడో ఒకప్పుడు డంప్‌లో అగ్ని రాజేస్తోంది. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలకు గురవుతున్నారు. అయినా అధికారులు స్పందించేలా కనిపించడంలేదు” అని గ్రామస్థులు మండిపడుతున్నారు. సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా, మున్సిపల్ శాఖ మరియు పర్యావరణ విభాగం చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపడం లేదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. డంప్



యార్డ్‌ను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, చెత్తను తగులబెట్టడం పూర్తిగా నిలిపివేయాలని కోరుతున్నారు.

# అమీన్‌పూర్‌లో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు . . . జిహెచ్ఎంసి స్పందిస్తుందా?

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

మున్సిపాలిటీ నుంచి ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనం అయిన అమీన్‌పూర్ పరిధిలో అక్రమ నిర్మాణాల పెరుగుదలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ హద్దుల్లో ఉన్న సమయంలో విచ్చలవిడిగా సాగిన అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అనేక భవనాలు నియమావళి ఉల్లంఘిస్తూ నిర్మాణం పూర్తిచేసుకున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. స్థానికుల మాటల్లోే మున్సిపాలిటీ పాలనలో ఎవరూ పట్టించుకోనందున పర్మిషన్ లేకుండా కమర్షియల్ షెడ్లు, అనుమతికి మించి అంతస్తులు, పార్కింగ్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి ఉవ్వెత్తున అక్రమాలు జరిగాయని చెబుతున్నారు. ముఖ్యంగా కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడా, అమీన్‌పూర్ ప్రధాన రహదారి





ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. జి ప్లస్ టూ పర్మిషన్ ఉన్న చోట జి ప్లస్ ఫైవ్ భవనాలు నిర్మించడం, అనుమతి లేకుండా కమర్షియల్ గోడౌన్లు, గిడ్డంగులు, షెడ్లు నిర్మించడం, రోడ్లను ఆక్రమించడం వంటి నిర్మాణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వస్తోంది. ఇటీవల జిహెచ్ఎంసి పరిధిలోకి చేరిన నేపథ్యంలో అయినా ఈఅక్రమనిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారన్న నమ్మకంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి గుర్తింపు, సర్వే లేదా నోటీసులు జారీ కాలేదని, జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం స్పందించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలకు బలవత్తర చర్యలు తీసుకోకపోతే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, భద్రతాపరమైన ప్రమాదాలు తప్పవని వారు హెచ్చరిస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారుల నుంచి త్వరితగతి చర్యలు తీసుకుంటారన్న ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# అవినీతి రహిత సమాజానికి కృషి చేద్దాం..... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

-అవినీతి నిర్మూలన పై అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

సంగారెడ్డి, డిసెంబర్ 06(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

అవినీతి రహిత సమాజానికి అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో అవినీతి నిర్మూలనపై అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి తీవ్రమైన నేరమని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ లంచం ఇవ్వకూడదని అన్నారు. లంచం తీసుకోవడం నేరమని అన్నారు. ప్రజలు ధైర్యంగా అవినీతి పై నిలదీయాలని సూచించారు. Real Heroes Dont Pay BribeCorruption is a Crime, Not a ShortcutSpeak Up, Stand Tall, Stop Corruption వంటి సందేశాలతో కూడిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఎవరైనా అవినీతి ఘటనలను గమనించిన వెంటనే 1064 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. అవినీతి రహిత పాలనకు ప్రజల సహకారం అవసరమన్నారు. ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా సమాజంలో పారదర్శకతకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవినీతి నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవినీతి




నిరోధక శాఖ అధికారులు డి.ఎస్.పి. కె. సుదర్శన్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి: మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘన నివాళులు

సంగారెడ్డి డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, శనివారం సంగారెడ్డి లోని తన నివాసంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ జాతికి అందించిన సేవలను, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. వారి అందించిన స్ఫూర్తి, త్యాగాన్ని స్మరించుకుంటూ భారతదేశం కోసం త్యాగం చేసి వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ ఒకే ఒక్కడిని ఆయన స్మరించుకున్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సాయి ఈశ్వర చారికి ఘన నివాళి

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 6.బోధన్ పట్టణం :



బోధన్ లోని శనివారం రోజు ఉదయం 11 గంటలకు అంబేద్కర్ చౌరస్తా అమరవీరుల స్థూపం వద్ద బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి కి బీసీ సంఘాల ఐక్యవేదిక స్థానిక నియోజకవర్గం ( బీసీ జేఏసీ ) ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమ అనంతరం బీసీ సంఘాల కన్వీనర్ గాండ్ల రవీందర్ యాదవ్, సుధాకర్ చారి వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్ల యువత విద్యా, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కోల్పోయి దిగ్భ్రాంతికి గురై ఆత్మహుతి చేసుకోవడం బాధాకరమని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు నెరవేర్చ లేదుని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ చేసిన దారుణమైన మోసానికి శ్రీసాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందిని తెలిపారు. బి.సి రిజర్వేషన్ ల సాధన కోసం అమరుడైన విశ్వకర్మ బిడ్డ సాయి ఈశ్వరచారి, నీ ఆత్మత్యాగం వృథా పోదుని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మోసాల, అబద్దాల రాజకీయ కుట్రలను తిప్పికొడదాం అంటూ జోహార్ ఈశ్వరాచారి జోహార్, జోహార్, అంటూ జై బీసీ, జై జై బీసీ, నినాదాలతో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించడం జరిగింది .ఈ కార్య క్రమానికి బీసీ సంఘం నాయకులు గుమ్ములఅశోక్ రెడ్డి, మసుల శ్రీనివాస్,గోపి కిషన్, రవిశంకర్ గౌడ్, శంకర్ గౌడ్,హన్మండ్లు చారి, శేఖర్, జిమ్ శ్రీను, ఆశోక్ చారి, ఉదయ్, కస్ప లింగం సాగర్ గౌడ్, పెద్ద ఎత్తున బీసీ నాయకులు పాల్గొన్నారు .

## కిరూర్ గ్రామ శివారులో భారీ ముసలి ప్రత్యక్షం

సంగారెడ్డి డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం కీరూర్ గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో ప్రధాన రహదారిపై భారీ ముసలి ప్రత్యక్షమైంది. అటువైపుగా వెళ్తున్న స్థానికులు ముసలిని గుర్తించి భయంతో వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు ముసలి అని స్పష్టం చేశారు. అనంతరం దానిని సురక్షితంగా మంజీరా డ్యాములు అనగా గడి పెద్దాపూర్ పెద్ద చెరువులో వదిలినట్లు తెలిపారు. ఇంతకుముందు కొన్ని రోజుల క్రితం గడిపెద్దపూర్ చెరువులో భారీ ముసలి తిరుగుతుందని సమాచారం కూడా వెల్లడైంది కాబట్టి అదే ముసలి ఇటు వైపు ఏదో జీవుల కోసం వచ్చి ఉంటుందని అటల్ శాఖ అధికారులు తెలిపారు. ముసలి బయటకు వచ్చిన ఇలాంటి ప్రమాదం జరగలేదు కాబట్టి అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## సంగారెడ్డి డిపిఓ సాయిబాబా సస్పెండ్ జిల్లా కలెక్టర్

సంగారెడ్డి డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) సాయిబాబా పై ప్రభుత్వం వెయిట్ వేసింది. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినందున ఆయనపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు తెలిసింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన ఉత్తర్వులు జారీ చేశారు. తొందరలో ఉన్న స్థానాన్ని భర్తీ చేయాలని ఉత్తర్వులు కూడా జారీ చేశారు.

# రాజ్యాంగం భారతదేశ ప్రజలకు ఒక గొప్ప బహుమతి

-బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రావిశెట్టి రజిత రమేష్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (డిసెంబర్, 6)



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా. బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రావిశెట్టి రజిత రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం భారతదేశ ప్రజలకు ఒక గొప్ప బహుమతి అని అన్నారు. భారతదేశ చరిత్రను ప్రభావితం చేసినటువంటి వ్యక్తులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యులని 1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ ఎన్నో కష్టాలు అవమానాలు పోరాటాలు త్యాగాలు చేసి భారత రాజ్యాంగం అని ఒక గొప్ప గ్రంధాన్ని రాసి భారతదేశానికి ఒక దిక్సూచిగా దిశా నిర్దేశం చేసిన సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. .

# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

-గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

-సర్పంచ్ అభ్యర్థి పుప్పల సాయిలు

తెలంగాణ పత్రిక (డిసెంబర్, 6)



కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ బ్యాలెట్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారం సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పుప్పల సాయిలు గ్రామస్తులతో ఓటర్లతో మాట్లాడుతూ..... 25 సంవత్సరాలు పాత్రికేయ వృత్తిలో ఉండి పలు సమస్యలపై అనుభవం కలిగిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని గ్రామస్తులకు ఓటర్లకు తెలిపారు.కొత్తపల్లి గ్రామ సమస్యలను గ్రామంలో ఉన్న పలు కాలనీలలో సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీలను ఇస్తూ, బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సర్పంచ్ అభ్యర్థి పుప్పల సాయిలు కోరారు. గ్రామస్తులందరూ ఆశీర్వదించి గ్రామానికి సేవ చెయ్యటానికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అభివృద్ధి పరచుటకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. 11వ. తేదీన జరగబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం తరపున వివిధ సంక్షేమ పథకాలను గ్రామ పేద కుటుంబాలకు అందిస్తానన్నారు. యువకులకు వివిధ రంగాల్లో సంక్షేమ పథకాలు నా వంతుగా సహాయ సహకారాలు అందించుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటనన్నారు.ఈ ప్రచారంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ గడ్డం అశోక్ రెడ్డి కోటగిరి గణేష్ మాజీ వార్డు మెంబర్ పుప్పల గంగారం సాలూరి పెద్ద రాజన్న కోటగిరి సతీష్ గంగారం సందీప్ వివిధ వార్డ్ మెంబర్లు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు అభివృద్ధిలో భాగస్వామ్యం కావడమే మా దినచర్య ఎమ్మెల్యే నాయిని





తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 6

అభివృద్ధి పనుల్లో భాగంగ ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 31వ డివిజన్ హంటర్ రోడ్ మహీంద్ర షోరూం వద్దగల కాలనీలో సిసి రోడ్లు మరియు సిసి డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రతి వాడా ప్రతి గల్లి అభివృద్ధి చేసే విషయంలో కట్టుబడిఉన్నామని అన్నారు, గతంలో ఏ ఎమ్మెల్యే ఈ వాడలకు వచ్చిన దాఖాలాలు లేవని ఎవ్వరు ఇక్కడి ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. ప్రజాపాలనలో అభివృద్ధి విషయంలో మేము అలాంటి నిర్లక్ష్యం చెయ్యమని దానికి ఈ రోజు నలభై లక్షలతో అభిర్రుద్ది పనులకు శంకుస్థాపన చెయ్యడమే సాక్ష్యం అని అన్నారు, ప్రతీ రోజు అభివృద్ధిలో భాగాస్వామ్యం కావడమే మా దినచర్య అని తెలియజేశారు, కాలని వాసులందరు సహకరించి అభిర్రుద్దిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

-సాయిఈశ్వరచారి చిత్ర పట్టం వద్ద మౌనం పాటించి నివాళులార్పించిన గండ్ర..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,





భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు Dr.BR అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాల వేసి నివాళులర్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని అమరుడు సాయి ఈశ్వర చారి చిత్ర పట్టం వద్ద మౌనం పాటించి, నివాళులార్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,అసమానతలు లేని సమాజం కోసం వారు చేసిన పోరాటం మరువలేనిది. వారి స్ఫూర్తి ప్రస్తుత, భవిష్యత్ తరాలకు అందించేలా కేసీఆర్ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పారు. బాబా సాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి తెలియచేస్తూ... 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ సాయి ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకొని స్వర్గస్థులయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిసి కులాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు...

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి సిరిసిల్ల,వేములవాడ పట్టణాల్లో షాపింగ్ మాల్స్, బస్టాండ్లు, వేములవాడ దేవస్థానం,అగ్రహారం దేవస్థానం, మసీదులు తదితర ప్రదేశాల్లో పోలీసు జగిలాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి అనుమానాస్పద వస్తువులు, వాహనాలు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సహకారం ఉంటేనే భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలు చేయగలమని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్-100కి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. జిల్లా పోలీస్ శాఖ 24 గంటలూ ప్రజల రక్షణలో కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# ఎన్నికల పరీక్ష...! గ్రామ పంచాయితీ

-అభ్యర్థుల గుండెల్లో దడ దడ

మణుగూరు డిసెంబర్6, తెలంగాణ పత్రిక.







సర్పంచి ఎన్నికలంటే ఎవరికైనా పోటీ చేయాలనిపిస్తుంది. ఖర్చు విషయం తెలియగానే " అబ్బో అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలి..? ఇప్పటికిప్పుడు బ్యాంకులు రుణాలు ఇవ్వవు. అలా అని అప్పు చేద్దామంటే వడ్డీ, చక్ర వడ్డీ అని అప్పు తడిసి మోపడవుద్దీ..! గెలిస్తే నా సామి రంగ అదేంది..! దానికంటే ఎక్కువ సంపాదించొచ్చు" ఇదీ మధ్య కొందరునాయకుల మనోగతం.. ఎన్నికలు రావడంతో అభ్యర్థుల గుండెల్లో దడ మొదలైంది.. పార్టీల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారింది... ఈ ఎన్నికలు పలు పార్టీలకు అగ్ని పరీక్షగా మారాయి. ఎవరూ ప్రజలకు చేసిందేమీ లేదు. కానీ ప్రజల్ని మభ్యపెట్టే రీతిలో ముందుకొస్తున్నారు. అంతేకాదు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు. కానీ ప్రజలు సభలు, సమావేశాలకు జిందాబాద్ అనడం లేదు. ఎందుకంటే ఈ మాయ మాటలు వినీ వినీ విసుగొచ్చింది. దొంగ హామీలను ఎవ్వరూ నమ్మరని కొందరు ఖరాఖండిగా చెప్పేందుకు సమాయత్తమవుతున్నారు.. 'ఉన్నది ఒకటే జిందగి' ఈలోపే ఏదో ఒకటి చేసి శభాష్ అనిపించు కోవాలని ఎన్నికల్లో కొందరు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఎంతకైనా తెగించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

**డబ్బు.. మందు..?**

ఎన్నికల్లో ఎన్ని సభలు, సమావేశాలు నిర్వహించినా గెలుపు ప్రజలపైనే ఆధారపడి ఉంటుందని భావించి ఓట్లు దండుకోవడం కోసం ఓటర్లకు డబ్బును ఎరగా వేసేందుకు కొందరు నేతలు, ముఖ్యంగా పార్టీలు పథకం రచిస్తోంది. కులాల వారిగా ప్రజల్ని విభజించి డబ్బులు, మందును పంపిణీ చేసే బాధ్యతలను ఆయా కుల నాయకులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో లక్షల్లో డబ్బు, మద్యం ఏరులై పారనుంది. అడ్డదారుల్లో దిగుమతయినట్లు తెలుస్తున్న అక్రమ మద్యం. అవినీతి డబ్బు సంచుల మూటలు తీర్చుకుంటున్నాయి. అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషించాల్సి వస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తానికి సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికలు గ్రామాల్లో సందడి తెచ్చి పెట్టాయి.

**అన్నా...మా ఓటు మీకే..**

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఎన్నికలు అభ్యర్థులకు సవాల్ గా నిలిచాయి. ఏరోజు ప్రజల వద్దకు వెళ్లని నాయకులు ఇప్పుడు వంతుల వారిగా కలుస్తున్నారు. ఓటెయ్యమని అభ్యర్థిస్తున్నారు. బతిమిలాడుతున్నారు. దీనితో ప్రజలకు ఏం చెప్పాలో తెలియక ఓట్ల కోసం వస్తున్న అభ్యర్థులను విచిత్రంగా చూస్తున్నారు. అన్నా.. మా ఓటు మీకే వేస్తామని అప్పటికీ అలా అనేస్తున్నారు. మొత్తానికి ఎన్నికల లాటరీ ఎవరికీ ఎంత మందికి తగులుతుందో వేచి చూడాల్సిందే.

# కొడకంచి మాదారం పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ అమలు పరిశీలించిన జిల్లా నోడల్ అధికారి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక





జిన్నారం మున్సిపాలిటీలోని కొడకంచి మాదారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా నోడల్ అధికారి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయుల బృందంతో కలిసి శనివారం సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ' (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం కింద జరుగుతున్న మూల్యాంకన, బోధన పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మూడో తరగతి నాటికి ప్రతి విద్యార్థి చదవడం-రాయడం-గణితం వంటి ప్రాథమిక నైపుణ్యాలను సంపాదించడం ఎఫ్ఎల్ఎన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు అభ్యాసనానికి దోహదం చేస్తుందని చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించి, చదువుపై ఆసక్తి పెంచేలా బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను చదివించి, రాయించి తాము సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)









బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ ఆరో తేదీని బ్లాక్ డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అడిషనల్ డీసీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ హొటల్స్ దేవాలయాలు, షాపింగ్ మాల్స్, రద్దీ ప్రాంతాలు, చారిత్రక కట్టడాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశారు. బ్లాక్ డే సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మొద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేసే వారిపై నిఘా పెట్టారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి ముందస్తు చర్యలు తీసుకున్నారు.

# నేను బలపరిచిన అభ్యర్థులను సర్పంచులు గా గెలిపించండి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)**

స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గట్టు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే ఈ రోజు గద్వాల నియోజకవర్గం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గట్టు మండల పరిధిలోని చమన్ ఖాన్ దొడ్డి, ఇందువాసి, బోయలగూడెం, చిన్నోనిపల్లి ఆర్ &ఆర్ సెంటర్, మిట్టదొడ్డి గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే మా తరపున బలపరిచిన అభ్యర్థులకు గెలిపించాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలోని వాల్మీకి మహర్షి, కనకదాసు విగ్రహాలకు పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు

అదేవిధంగా గట్టు మండలంలో బోయలగూడెం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే గ్రామ సర్పంచులు మనవాళ్లు గెలవాలి గతంలో గట్టు మండలంలో గ్రామాలలో గతంలో నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రాంతంలోని ప్రజలు వివిధ ప్రాంతాలకు వలసలుగా వెళ్లేవారు ఇక్కడ కరువు కాటకాలకు నిలయంగా గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధికి నోచుకోలేకపోయాయి అని పేర్కొన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గట్టు మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది ముఖ్యంగా గ్రామాలలోని మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం విద్యుత్





పాఠశాలలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందువులకు దేవాలయం దగ్గర ముస్లింలకు మసీదుల దగ్గర క్రిస్టియన్లకు చర్చి దగ్గర కమిటీ హాల్ లను నిర్మాణం చేసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానితో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుంది ప్రభుత్వ అమలుపరిచిన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీల భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు సబ్సిడీ గ్యాస్, సిలిండర్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం అందించడం జరిగింది. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ధార మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం మహిళలకు వివిధ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించారు. అదేవిధంగా మండలానికి బస్సు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ కేంద్రం పాయింటును ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. భవిష్యత్తులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మీ మీ గ్రామాలలో మేము బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును నెల 11-12-2025 నాడు ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు....

**సర్పంచి అభ్యర్థులను గెలిపిద్దాం గ్రామపంచాయతీ అభివృద్ధి వైపు నడిపిద్దాం..**

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, సింగల్ విండో డైరెక్టర్ మహేష్ రెడ్డి, నాయకులు రామాంజనేయులు, కురుమన్న ,బసవరాజ్ గౌడ్, రమేష్, వీరేష్ గౌడ్, షేక్షిక్ నర్సింహులు, నాగారాజ, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన సిపిఎం నాయకులు రమేష్ గౌడ్

**తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం (డిసెంబర్ 6)**

భారత రాజ్యంగా నిర్మాత డా|| బీఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతిసందర్భంగా ఈరోజు మునిపల్లి చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికిపూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మునిపల్లి మండల నాయకులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ... భారత రాజ్యంగా రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ గారు,ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఒకటే అని,కులాల అసమానతలు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు సాగాలని అన్నారు. కులమత ప్రాంతం విభేదాలు లేకుండా అందరికీ ఓటు హక్కు కల్పించి సమానత్వాన్ని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఆయన కల్పించిన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం ప్రతి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని . భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ఆయన చూపిన బాటలో పయనించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగేష్, కల్లుగీత కార్మిక సంఘం మునిపల్లి మండల అధ్యక్షులు నాగరాజుగౌడ్. టిఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గరీబుద్దిన్, మాజీ వార్డ్ మెంబర్ మల్లేశం, మొగులయ్య, కార్తీక్ ,దేవాన్ తదితరులు పాల్గొన్నారు.



## మహనీయునికి ఘన నివాళులు

**సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక**



భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహనికి టీడీపీ సీనియర్ నాయకులు మిద్దె ప్రకాష్, టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు & టీడీపీ వేములవాడ అడాహక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి పూలమాలలు వేసి నివాళులార్పించడం జరిగింది. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సమానత్వానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన భారతరత్న డా.భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ మనం స్మరించుకుంటూఘన నివాళి అర్పిస్తున్నాము.డా.అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు,ఆయన ఒక యుగకర్త, జ్ఞానజ్యోతి,సమానత్వ సిద్ధాంతానికి ప్రతీక.రాజ్యాంగ నిర్మాతగా ఆయన అందించిన రాజ్యాంగం మన దేశానికి ఆత్మ.ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని, న్యాయాన్ని అందించిన మహనీయుడు.సామాజిక విప్లవకారుడిగా అంటరానితనం, కులవివక్ష అనే చీకట్లను పారద్రోలి, కోట్లాది మంది అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆశాదీపం.న్యాయవాదిగా,ఆర్థికవేత్తగా ఆయన మేధస్సు,ఆలోచనలు నేటికీ ఎంతోమందికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయి.ఆయన చూపిన మార్గంలో పయనించడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి. సమాజంలో సమానత్వం,న్యాయం, విద్య అందరికీ అందేలా కృషి చేయాలని, ఆయన ఆశయాలను మనసా, వాచా, కర్మణా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రతిన పూనుకుందాం.

## ఐజేయూ నేతలను సత్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు

**ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక**



నూతనంగా ఎన్నికైన ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సత్కరించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టులు గడ్డం రాజిరెడ్డి, వల్లాల వెంకటరమణ,తోట సుధాకర్,సంగోజు రవి, టి యు డబ్ల్యూ జె ఐజేయు వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నికైన శ్రీరాం రాంచందర్,మట్ట దుర్గాప్రసాద్ లను శాలువాలతో సత్కరించి మెమొంటో లు అందించి సన్మానించారు. యూనియన్ కు విశేష సేవలందించి నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా పదవీకాలం పూర్తి చేసుకున్న నల్లాల బుచ్చిరెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్యలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న నేతలకు పదవులు రావటం అభినందనీయమని అన్నారు. ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే విరహత్ అలీ, రాంనారాయణ నాయకత్వంలో రాష్ట్రంలో జర్నలిస్టుల అభ్యున్నతి కోసం కోసం పనిచేస్తున్న యూనియన్ టి యు డబ్ల్యూ జె, ఐ జె యు మాత్రమేనని అన్నారు. క్లబ్ లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు ఎండీ నయీంపాషా, విజయరాజ్, ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నేతలు సోమనర్సయ్య, రాజేంద్రప్రసాద్, సంపత్ రావు, పాషా, తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవలు

# చిరస్మరణీయం ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6(తెలంగాణ పత్రిక)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సంధర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగమే ప్రతి భారత పౌరుడికి హక్కులు గౌరవం అవకాశాలు కల్పించింది సామాజిక సమానత్వం కోసం ఆయన జీవితాంతం పోరాడిన ధైర్యసాహసాలు సర్వదా స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామ రవికిరణ్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ మొహియుద్దీన్ యువ నాయకులు మిథున్ రాజ్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప బరూర్ దత్తాత్రి గణేష్ చంద్రయ్య అలీసలీం వెంకట్ నరసింహ రెడ్డి ఇబ్రహీం జుబేర్ వెంకట్ సాగర్ లక్ష్మీ కాంత్ జాకీర్ మోహన్ బి ఆర్ ఎస్వీ నాయకులు ఫయాజ్ రఘు తేజ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పట్టణంగా మారిన తర్వాత ఇస్నాపూర్‌లో అక్రమ అనుమతులపై వివాదం

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక**



పంచాయతీ మున్సిపాలిటీగా మారిన నేపథ్యం లో ఇస్నాపూర్‌లో అధికారులు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేక అధికారి పాలన సమయంలో గ్రామ పంచాయతీ కేటాయించిన భూములపై కూడా అనుమతులు ఇవ్వడం స్థానికంగా వివాదాస్పదంగా మారింది. ఇస్నాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీశైలం మాట్లాడుతూ మున్సిపాలిటీగా మారిన తరువాత భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలు రెచ్చిపోతున్నాయని తెలిపారు. పలు వెంచర్లలో, ముఖ్యంగా ఈదులమ్మ కుంట పరిసరాల్లో భారీ స్థాయిలో భూములు ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. సర్వే నంబర్లు 240అ, 240ఆ, 242 లో 1984లో గ్రామ పంచాయతీ రూపొందించిన లేఔట్‌ను తరువాత డబుల్ లేఔట్ చేసి, గ్రామ అవసరాల కోసం కేటాయించిన ప్లాట్ నం. 89లోని 283 గజాల స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు ప్రారంభించారని ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా మున్సిపల్ అధికారులు స్పందించలేదని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ ఏర్పడ్డ తర్వాతే రూ.3 కోట్ల విలువైన ఈ ప్లాట్‌తో పాటు పలు పట్టా భూములు కూడా ఆక్రమణకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్‌ను నిలదీయగా ప్రత్యేక అధికారి పాలనలోనే అనుమతులు జారీ అయ్యాయని, ఇప్పుడు విషయం తమ దృష్టికి రావడంతో నోటీసులు ఇచ్చి పనులను నిలిపివేశామని స్పష్టం చేశారు.

# బీసీలకు ప్రభుత్వం అన్యాయం

**-బిసి డిక్లరేషన్ ను తుంగలో తొక్కిన ప్రభుత్వం**
**-సాయి ఈశ్వర చారి కుటుంబానికి ప్రభుత్వం రూ 50 లక్షలు ఎక్షగ్రేసియా ప్రకటించాలి**
**-కంచర్ల రవి గౌడ్ డిమాండ్**




**సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక**

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి ఆత్మహత్యకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల పేరిట ప్రభుత్వం వర్గాలను మోసపూరితంగా నమ్మబలికిందని, ఆ అన్యాయానికి నిరసనగా సాయి ఈశ్వర చారి ఆత్మహత్యకు పాల్పడ్డాడని రవి గౌడ్ తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన హామీలు మాయమాటలేనని, అవి ప్రభుత్వ అసలు వైఖరికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్రంలో ఉన్న బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఘటనపై నోరు విప్పకపోవడం దురదృష్టకరమని, బీసీలకు ఎన్నికల ముందుకి 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక కేవలం 17%కి కుదించడంతో బీసీ వర్గాలకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.సాయి ఈశ్వర చారి ఆత్మహత్యపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశం-రాష్ట్రానికి సమాధానం చెప్పాల్సిందేనని రవి గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన ఈ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎప్పటికీ క్షమించబోదని హెచ్చరించారు."తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీసీ వర్గాలు అభివృద్ధి పథంలో ప్రయాణించగా, ప్రస్తుత ప్రభుత్వం బీసీలను పూర్తిగా విస్మరించి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తుంగలో తొక్కింది," అని ఆయన అన్నారు.సాయి ఈశ్వర చారి కుటుంబానికి కనీసం రూ.50 లక్షల ఎక్స్రేషియా ప్రకటించి, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వడ్లురి వేణు, అరెల్లి వినయ్, ద్యావనాపెళ్ళి సందీప్, అలుగునురి వినాయక్, శ్రీకాంత్, శ్రీనివాస్ రావు,

# విద్యుత్ షాక్ తో బర్రె మృతి





**డోర్నకల్ డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఆనేపురం గ్రామపంచాయతీ లో బుధవారం సాయంత్రం సమయంలో బర్రె విద్యుత్ శాఖతో మృతి చెందినట్లు యజమాని తెలిపారు. ఈ సందర్భంగా యజమాని కొండ్ర యాకయ్య మాట్లాడుతూ సుమారు 60 వేల రూపాయల విలువగల బర్రె మరణించడంతో తనకు నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ తనకు న్యాయం చేయాలని తెలిపారు. అలాగే నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవాలని రైతు తన గోడు వ్యక్తం చేశారు.

## టి డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

- ప్రతి ఒక్కరికి ఓటు హక్కును ప్రసాదించిన వ్యక్తి

కామారెడ్డి, డిసెంబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రతి ఒక్కరికి ప్రతి పనిలో భాగస్వామ్యం ఉండాలని ఉద్దేశంతో గత రోజుల్లో కొందరికే పరిమితమైన ఓటు హక్కును అందరికీ పరిమితం చేసిన మహోన్నత వ్యక్తి భారత రత్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అని టి డబ్ల్యూ జేఎఫ్ నాయకులు అన్నారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందుగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత సంఘ సంస్కర్త అని, రాజ్యాంగ నిర్మాత గా, భారత రాజ్యాంగ ప్రధాన శిల్పిగా ఆయన ప్రసిద్ధి చెందారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఆయన స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. సంఘంలో ప్రతి ఒక్కరికి గౌరవం దక్కలనే నినాదంతో అంటరానితనం, కుల నిర్మూలన కోసం విశేష కృషి చేశాడన్నారు. అణగారిన వర్గాల న్యాయం, సమానత్వం, గౌరవం కోసం పోరాడారనీ, మహిళల సాధికారతకు, కార్మికుల హక్కుల కోసం కృషి చేశారన్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి వంటి అనేక ఉన్నత డాక్టరేట్ పట్టాలను పొందారన్నారు. ఆయన పుట్టినరోజు ఏప్రిల్ 14 ప్రభుత్వం అధికారికంగా అంబేద్కర్ జయంతి గా సమానత్వ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యులు చర్లవంచ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాకూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డా బి.ఆర్.అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన

-హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ళ విమలా శ్రీనివాస్ రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్6(తెలంగాణ పత్రిక)



డా బిఆర్ అంబెడ్కర్ గారి వర్ధంతి సందర్భంగా శనివారం హుగ్గేల్లీ గ్రామంలో డా బి.ఆర్.అంబెడ్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ళ విమలా శ్రీనివాస్ రెడ్డి ఈకార్యక్రమంలో వారితో పాటు హుగ్గేల్లీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి సీనియర్ నాయకులు కొనింటి మానయ్య,బూతపిల్లి.నర్సింహులు జంబుల రాములు బాల్ రాజు జగదీశ్వర్ రెడ్డి సి హెచ్ రాజశేఖర్ వెంకట్ రెడ్డి నరేష్ మునేందర్ రెడ్డి కొనింటి సతీష్ కుమార్ ప్రేమ్ దాస్ నర్సింహులు కొనింటి రాజు నిఖిల్ పాండురంగా రెడ్డి బబ్లూ ఎరుకలి జగన్నాథంబక్కప్ప మ్యాతరి మనోజ్ కుమార్ పోతురాజు రాములుమ్యాతరి నర్సింహులు అంజప్ప యాదగిరి రెడ్డి మ్యాతరి సురేష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

-బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 6:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు భారతదేశ రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల గాని వెంకటేష్ గౌడ్, తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించబడింది. డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలను, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను గుర్తు చేసుకుంటూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 69వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి

-బీసీలకు రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందని మనస్థాపానికి గురై ఈశ్వర చారి ఆత్మబలిదానం దురదృష్టకరం

-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 6:(తెలంగాణ పత్రిక):-

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరియు బీసీ రిజర్వేషన్ల పై జరిగిన అన్యాయం కారణంగా ఆత్మబలిదానం చేసుకున్న ఈశ్వరచారి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ బీసీలు ఎవరు కూడా అధైర్య పడొద్దు, ఆత్మహత్యలు చేసుకోవద్దని అధైర్య పడద్దని ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని బీసీల ప్రజల పోరాటం తోనే ఉద్యమించి మన హక్కులు సాధించుకునే దిశగా మనం అడుగులు వేయాలని అమరుడు ఈశ్వర చారి ఆశయం కోసం మనమందరం కలిసికట్టుగా పోరాడి మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉంటుందని నరేందర్ గౌడ్ అన్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన హత్యగా వేసి సమాజం భావిస్తున్నాను సాయి ఈశ్వర చారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం మరియు కోటి రూపాయలు ఇవ్వాలని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం అదుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ తెలంగాణ



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ణాటక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కోలా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు జానయ్య, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రామరాజు, మండల అధ్యక్షులు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

-ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ ఈ నెల 21న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి.పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం






నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల ఇన్చార్జి కార్యదర్శి పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, డీఎస్పీ నాగేంద్రచారి, మేజిస్ట్రేట్లు ప్రవీణ్, సృజన, జ్యోతిర్మయి మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బీసీ నాయకుల ముందస్తు అరెస్టులు

-అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 6:(తెలంగాణ పత్రిక):-




ముఖ్యమంత్రి దేవరకొండ పర్యటన సందర్భంగా ముందస్తుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తున్న బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ని ఉదయం అదుపులోకి తీసుకొని మిర్యాలగూడ పట్టణంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే సవాలుగా మారిందని బిసి రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు రిజర్వేషన్లు లేకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తూ బీసీలను అన్యాయానికి గురిచేశాయని బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై నిన్న హైదరాబాదులో సాయి ఈశ్వర చారి కూడా ఆత్మ బలిదానం చేసుకున్నారని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ముందస్తు అరెస్టతో బీసీ ఉద్యమాన్ని ఆపలేవని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో,బీసీ మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, చిత్రం ఉమ ఉన్నారు. అక్రమ అరెస్టు పట్ల బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తీవ్రంగా ఖండించారు.

## జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద....

-ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు

వరంగల్ జిల్లా డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక



జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ పుర్తియ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## బిజ్వారం లో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత - బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

జోగులాంబ గద్వాల జిల్లా(తెలంగాణ పత్రిక)మల్దకల్ మండలం

పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ లు ఎమ్మార్పీఎస్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బిజ్వారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీపీలు వై.సత్యా రెడ్డి వై.రాజారెడ్డి, సీనియర్ నాయకులు వై.శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్పీఎస్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వై.సత్యారెడ్డి వై.రాజారెడ్డి మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎన్నికలు జరుగుతున్నాయని, రాజ్యాంగం లో పొందుపరిచిన హక్కులు, చట్టాల వల్ల భారతదేశ అభివృద్ధికి పునాదిగా నిలబెడుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆలోచన విధానాలను కొనసాగించినప్పుడే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు.గ్రామంలోని ప్రజలంతా కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి అన్నదమ్ముల వలె ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, టి.కృష్ణమూర్తి,



కొంకల గోకరన్న, సీమాలోంబాయి తిమ్మప్ప, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎస్.రాజానందం, పి. దేవసహాయం, పి.దాస్, ఎస్. వెంకటన్న, ఎస్. తిరుమలేష్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, కృపా నందం, చిన్న ఆశన్న, పి.చిన్న, పి.డాన్, పి.విజయ్, పి.చిన్నబాబు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుతో అడెల్లి రవీందర్ భేటీ

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు గారిని, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు జిల్లా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై రవీందర్తో చర్చించారు.రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలపై పార్టీ విస్తృత స్థాయిలో పోరాటాలు చేపట్టనున్నట్లు రాంచంద్రరావు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని కార్యకర్తలు, నాయకులు మరింత కృషి చేసి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు.

## ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అలంపూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ వియం అబ్రహం

జోగులాంబ గద్వాల జిల్లా (తెలంగాణ పత్రిక)



అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామానికి చెందిన నాగమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే వల్లురు గ్రామానికి వెళ్లి భౌతికకాయనికి సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. వారితో పాటు వడ్డేపల్లి మండల మాజీ జెడ్పీటీసీ కాశపోగు రాజు, గిడ్డా రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , ధర్మ రెడ్డి , గిరిధర్ రెడ్డి ,నాయకులు తదితరులు ఉన్నారు..

# ఈశ్వర చారి మృతికి నిరసనగా కామారెడ్డిలోర్యాలీ

-స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో

కామారెడ్డి ,డిసెంబర్ 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీసీలకు రిజర్వేషన్లు అమలు కావడం లేదన్న బెంగతో ఈశ్వర చారి పెట్రోల్ ఒంటిపై పోసుకుని డిప్పంటించుకుని ఆత్మబలిదానం చేసినందున ప్రభుత్వం కళ్ళు తెరవాలని కోరుతూ కామారెడ్డిజిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘం భవనం నుండి,తిలక్ రోడ్డు,జేపీఎన్,సిరిసిల్లా రోడ్ మీదుగా నిజాంసాగర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి, మానవహారం నిర్వహించి, అక్కడి నుండి జ్యోతిబాపూలే విగ్రహం వరకు వెళ్లి ఆత్మ బలిదానం చేసుకున్న సాయి కి నివాలి అర్పిస్తూ మౌనం పాటించడం జరిగింది..

ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ

బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి ఒక నిప్పు కనికలా తన ప్రాణాన్నే త్యాగం చేసిన వీరుడు సాయి ఈశ్వర్ చారి.బీసీ లకు అడుగడుగునా జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని బీసీ ఉద్యమానికి జ్వాల రగిల్చిండు.ఇది ఆత్మహత్య కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్, బీజేపీ లు చేసిన హత్యే.

అగ్రవర్ణ నాయకులైన రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలే దీనికి బాధ్యత వహించాలి.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,9వ షెడ్యూల్లో చేర్చకుండా చోద్యం చూస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం రెండు పార్టీలు బీసీ ద్రోహులే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు పోటీ చేస్తే కూడా ఓర్వలేని అగ్రవర్ణ నాయకులు.దీనికి మొన్న నల్గొండ లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులు చేసిన ఆకృత్యమే ఉదాహరణ.ఒక బహుజన బీసీ బిడ్డ యాదవ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పోటీలో ఉంటే కిడ్నాప్ చేసి బలవంతంగా మూత్రం తాగించిన ఘటన చూస్తేనే తెలుస్తుంది వాళ్ల కుటిల నీతి,ఇలాంటి నాయకుల ఆగడాలు చూసి తట్టుకోలేక ఈరోజు సాయి చనిపోవడం జరిగింది. దయచేసి ఏ ఒక్క బహుజన బిడ్డ కూడా ఆత్మబలిదానం చేసుకోవద్దు. మీ మరణం కుటుంబానికి తీరని లోటు.బరి గీసి కొట్లాడుదాం, తలపడి గెలుద్దాం. ఆనాడు తెలంగాణ మలిదశ ఉద్యమానికి శ్రీకాంత్ చారి ఊపిరి పోస్తే, ఈరోజు బీసీ ఉద్యమనికి ఈశ్వర్ చారి అగ్గి రాజేసిండు. శ్రీకాంత్ చారి మరణం ఎలా అయితే వృధా కాలేదో, ఈరోజు ఈశ్వర్ చారి మరణం కూడా వృధా కాదు,జనాభా దామాషా ప్రకారం మెమెంతో మాకంత అనే నినాదంతో




రిజర్వేషన్లు సాధించి చారికి నిజమైన నివాళులు అర్పిస్తాం. చారి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి, పిల్లల చదువుకు బాధ్యత తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు నీల నాగరాజు, కుంబాల లక్ష్మణ్ యాదవ్, స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెపూరి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు రాజమౌళి, సలహాదారు ఎల్ బ్రహ్మం, పట్టణ సంఘం అధ్యక్షులు మార్కంటి పి.శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, కోశాధికారి సిహెచ్ శేషు చారి, గౌరవ అధ్యక్షులు వై.బ్రహ్మం, కార్యవర్గ సభ్యులు, బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు బాజ లలిత తదితరులు పాల్గొన్నారు.

# బెండాలపాడు పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం

-నూతన సర్పంచ్ గా బొర్రా లలిత

-రేవంత్ రెడ్డి వచ్చిన గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ గా ఏకగ్రీవం

-గ్రామ ప్రజలు అందరికీ ధన్యవాదాలు తెలియజేసిన బొర్రా లలిత.

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 6, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం,బెండాలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా లలిత బెండాలపాడు గ్రామ పంచాయతీ ప్రజలు, యువతి యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు అందరి సమన్వయంతో సర్పంచ్ గా ఏకగ్రీవంగా ప్రకటించారు.

గ్రామ అభివృద్ధి కోసం ఏక కంఠం

ఎస్టీ మహిళ రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామాభివృద్ధి ప్రధాన ధ్యేయంగా గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనపెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి సర్వసభ్య మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో అభివృద్ధి పదంలో బెండాలపాడు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బెండాలపాడు పంచాయతీని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 312 ఇండ్లు ఇచ్చి సుమారు 15 కోట్ల 60 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టారు. సాక్షాతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బెండాలపాడు గ్రామానికి తీసుకొచ్చి ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర వ్యాప్తంగా గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమును సి.ఎం చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది. పోడు వ్యవసాయ దారులకు దాదాపు 150 సోలార్ సౌర విద్యుత్ మోటారు బోరు బావులు ఇవ్వటం జరిగింది. ఎమ్మెల్యే పంచాయతీ గ్రామాభివృద్ధిని గ్రామస్తుల సమన్వయంతో కలుపుకొని రాజకీయాలకు అతీతంగా తన భుజాలపై వేసుకుని వివిధ దశల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలు అర్హులైన వారు లబ్ధి పొందుతున్నారు అన్నారు. ఉచిత విద్యుత్, 2 లక్షల రైతు రుణ మాఫీ, సన్న బియ్యం, 500/- రూపాయలకు గ్యాస్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు పంపిణీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఇందిరమ్మ చీరలు మొదలగు అభివృద్ధి సంక్షేమ



కార్యక్రమాల అమలు తీరును చూసి బొర్రా లలిత ని సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఆమోదించి ప్రకటించాము. నన్ను బెండాలపాడు పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికున్న అన్ని పార్టీల వారికి, నాతో పాటు 10 వార్డుల్లో ఎన్నికైన సభ్యులకు మరియు పంచాయతీ ప్రజలకు నా ధన్యవాదాలు.

# సుజాత నగర్ లో అంబేద్కర్ 69వ వర్ధంతి

సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

కొత్తగూడెం ఆర్ సి నవంబరు 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల కేంద్రంలోని, హరిజనవాడ,అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు , ఈ సందర్భంగా వర్ధంతి తోపాటు విగ్రహ ఏర్పాటు మూడవ వార్షికోత్సవ సభ నిర్వహించారు ఈ సభ ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ ఈ దేశ సమస్త జీవరాశికి సమాన హక్కులు తను రాసిన రాజ్యాంగం ద్వారా అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని, ఆయన బహుజనుల కోసం దళితుల కోసం మహిళల కోసం ఎనలేని జ్ఞాన పోరాటాలు నిర్వహించారని , ఓటు అనే ఆయుధాన్ని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కు గా అందించారని అన్నారు, ఆయన వర్ధంతి రోజున అందరూ ప్రతిజ్ఞ భూని రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని, నేడు అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే ఆ మహనీయుని త్యాగఫలమేనని తెలిపారు, దేశ పీడిత ప్రజల కోసం అంబేద్కర్ తన కుటుంబాన్నే త్యాగం చేశారని, బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, శానిటైజర్ అధికారి అశోక్ చౌహన్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేబీ శౌరి, ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్, జె బి పి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, మాదిగ వనభోజనాల రూపకర్త చదలవాడ సూరి, మాదిగ జేఏసీ నాయకులు మోదుగు జోగారావు ,ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు ,మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, జలగం యువసేన నాయకులు సయ్యద్ యాకూబ్ అలీ, వార్డ్ ఆఫీసర్ రవి ,మాదిగ ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు, సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు ,గుండేటి ఆదినారాయణ, తడికమల్ల దిలీప్ ,ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు ,మురిపిటి నాగేష్, ఎర్నం వరయ్య ,కాకటి బాబు, మాదిగ యువజన నాయకులు మొగిలి పాక మురళీకృష్ణ ,కుంపటి



నాగరాజు, గంగపురి వెంకటేశ్వర్లు ,వేల్పుల రాజు ,మంద చంటి, దంసలపూడి గాంధీ ,గుండేటి దుర్గా, కాకటి నరసింహారావు, గడ్డం రాజేందర్, తోకల వెంకటేశ్వర్లు, దంసలపూడి నాగరాజు ,ఈట వెంకట సాయి, కత్తి కృష్ణ, దంసలపూడి పవన్, ఇనుపనూరి రమేష్ ,తేలూరి ఉదయ్ ,గుర్రం పవన్ ,కవులూరి దుర్గారావు ,కేసు పాక శ్రీను, కాకటి సుందరం, కేసు పాక పుల్లయ్య, దంసలపూడి గాంధీ, గుర్రం వీరస్వామి, మార్క్ రాజు, కత్తి మనోజ్, కుక్క ముడి సాత్విక్, షాష, చర్ల అమృతరావ్, తిరుపతయ్య, ఈట వెంకటమ్మ, దంసలపూడి అమృత ,తోకల భవాని ,గుర్రం ఆరోగ్యం, షేక్ షకీల, కుక్క ముడి అంజమ్మ ,దంసలపూడి ఉమా, కుక్కముడి దుర్గ, గద్దల అలివేలు ,కాకటి సరోజిని, కత్తి పుల్లమ్మ, వేల్పుల రేణుక ,కేసు పాక రాజ్యలక్ష్మి, కత్తి సంతోషం, కేసు పాక సీతారాములు ,గుర్రం రాధ, కేసు పాక లక్ష్మి ,మంద మెర్సి తదితరులు పాల్గొన్నారు.

# నవ్వ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నేడు శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజ

కూకట్‌పల్లి డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)

శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బాపూజీ హైస్కూల్ కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు 20వ పడి గురుస్వామి కోరారు. బాపూజీ హైస్కూల్లో తుమ్మలగుంట రామచంద్రప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం జరిగే కార్యక్రమానికి పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, అయ్యప్ప మాలధారణ స్వాములు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్న మహా పడిపూజ కార్యక్రమంలో శంకర్ లింగం గురుస్వామి, రమేష్ గురుస్వామి, లక్ష్మీనరసింహ భజన మండలి, పూజారి భుజంగాచార్యులు, రమేష్ గురుస్వామి, సంతోష్ గురుస్వామి, శ్రీనివాస్ శర్మ గురుస్వామి తదితరులు పాల్గొననున్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,నివాళులర్పించిన

-గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిహనుమంతు నాయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)



ఈరోజు గద్వాల పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్" గారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బాసు హనుమంతు నాయుడు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు....ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, కోటేష్, గంజిపేట రాజు,శేఖర్ నాయుడు, తిరుమలేష్, అహ్మద్, మహమ్మద్, సమీర్, పరుశురాం, వెంకటేష్, రాజు, వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...

# ఓటు ప్రజల ప్రాథమిక హక్కు వాటిని దుర్వినియోగం చేయకండి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 6




ఆత్మకూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలందరూ ఓటు మీ ప్రాథమిక హక్కు వాటిని అధికార పార్టీల బలముతో ఇనామినేషన్ చేయాలన్న ఆలోచనలను ప్రజలందరూ తిరుగుబాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం గ్రామాల్లో అభ్యర్థులను డబ్బులు ఆశ చూపి ఏకగ్రీవం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకందరికీ ఓటు హక్కును కల్పించాలని ప్రతి ఒక్కరు గుర్తించాలని వారన్నారు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి బలముతో ఏకగ్రీవం చేస్తున్నారని అందుకు ప్రజలే తిరగబడాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆయనతోపాటు మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ రియాజ్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 69వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళి

తెలంగాణ పత్రిక డిసెంబర్ 6



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంతో ఘనంగా ఆయన స్మరించుకొని భారత రాజ్యాంగ స్ఫూర్తిదాత, నవ భారత నిర్మాణ కర్త అయినటువంటి గొప్ప ప్రపంచ మేధావి అయినటువంటి అంబేద్కర్ నివాళులర్పించడం జరిగింది.భారతదేశంలో చూసుకుంటే ఒకవైపు మతోన్మాదం పెంచి పోషిస్తూ, భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా, కుల వివక్ష, అంటరానితనం పెంచి పోషించే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు పెంచి పోషిస్తుంది. ఈ క్రమంలో యావత్ ప్రజానీకం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిస్తూ ఈ జరగబోయే స్థానిక సంస్థల సర్పంచిఎన్నికల్లో గ్రామ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిని, నీతి నిజాయితీగా వ్య వరించే వ్యక్తిని, గ్రామాన్ని అభివృద్ధిపరిచే వ్యక్తిని ఎన్నుకోవాలని డబ్బుకు, మద్యానికి ఓటు నమ్ముకుని మన భవిష్యత్తు, మన గ్రామ భవిష్యత్తును, అంధకారం చేసుకోవద్దని నిజాయితీ గల వ్యక్తిని ఎన్నుకోవాలని పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, చిలువేని రాజు,మర శ్రీకాంత్, మారా రంజిత్ కుమార్, ర్యాగల లచ్చైయ్య, ఇటిక్యాల వీరేశం, గడ్డి మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషా,ఆశీస్సులతో ముందుకు వెళతాం

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రికొత్తగూడెంజిల్లా, లక్ష్మీదేవి పల్లి మండలం శేషగిరి నగర్ గ్రామ పంచాయతీ నుండి, సర్పంచ్, మరియు వార్డు నెంబర్స్ నామినేషన్ వేయడం జరిగినది, సాంబశివరావు, సాబీర్ పాషా, ఆదేశాలతో , కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సిపిఐ పార్టీ బానోతు శాంతి సర్పంచ్ గా, వార్డు నెంబర్స్ (1) వార్డు మాలోతు అరుణ, (2) వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి జోసెఫ్ , (3) వార్డు మాలోతు అమల,(4) వార్డు గూగులోతు నగేష్,(5) వార్డు కరిష రత్నకుమారి, (చిట్టమ్మ )(6) వార్డ్ ధర్మ, (7) వార్డ్ కనితి నాగమణి, డమ్మీ క్యాండిడేట్, పెద్ది స్వర్ణ రేఖ (8) వార్డ్ కాకాటి అమల (అంబేద్కర్ భార్య) మా అందరినీ గెలిపిస్తే ఎలాంటి అక్రమాలకు లోబడకుండా గ్రామ అభివృద్ధి కి తోడ్పడుతాం, గతంలో ఏ అధికారం లేకున్నా చాలా పనులు చేసాము, మొన్నటి నెల ఎమ్మెల్యే గారితో చెప్పించి నాలుగు గల్లీ రోడ్లు వేయించడం జరిగింది . మేము అధికారంలోకి వస్తే మరిన్ని పనులు చేస్తాము, అని మాట ఇస్తున్నాము, సిపిఐ ఇన్చార్జ్ గా కోలాపురి ధర్మరాజు నల్ల శీను, ఉల్లోజీ వెంకట్,సన్నీ, రవి, గ్రామ పెద్దలు కాంగ్రెస్, సిపిఐ నాయకులు, ఇంతియాజ్ , బుస రాజయ్య, రామదాసు, గబ్రియేల్, బాబురావు, మహేష్, కనకయ్య, అంబేద్కర్, కమ్రాన్, అబ్బ శ్రీను, అయిలయ్య, పూర్ణ, రామస్వామి, జానీ మియా, వెంకటేశ్వర్లు, రత్తయ్య, మహిళా సమాఖ్య నాయకురాళ్లు, షహీన్, విజయలక్ష్మి, కైసర్, షమీమ్, రేణిగుంట్ల లక్ష్మి, కుంటి పుష్ప, సునీత, అయిత ధనలక్ష్మి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సినిమా షూటింగ్ ప్రారంభించిన, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

– హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు





డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా షూటింగ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, క్లాప్ కొట్టి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి కోమటిరెడ్డి కి ఎంపీ ఆర్ఆర్ఆర్ తో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని, హీరో పునీత్ శివరాజ్ కుమార్ దంపతులు, నిర్మాత నల్లారి సురేష్ రెడ్డి, దర్శకుడు పరమేష్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ గవర్నర్ దత్తాత్రేయ యువ నాయకులకు స్ఫూర్తిదాయకం

– కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్.ప్రీతంరెడ్డి

కూకట్‌పల్లి డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)



యువ నాయకులకు హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదర్శప్రాయులని కూకట్‌పల్లి లోని కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్.ప్రీతంరెడ్డి అన్నారు. వివేకానందనగర్ కాలనీ లో దత్తాత్రేయను ప్రీతంరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిఆయనను శాలువా తో సత్కరించి దత్తాత్రేయ రచించిన ప్రజా కథలే – నా ఆత్మకథ బుక్ కాపీని ఆయన చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రీతంరెడ్డి మాట్లాడుతూ, సౌమ్యుడైన దత్తాత్రేయ మంచితనంతో నూతన ఒరవడి సృష్టించి సుదీర్ఘ రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగిస్తూ నేటితరం నాయకులకు ఆదర్శంగా నిలిచారని కితాబిచ్చారు. యువ నాయకులు బండారు దత్తాత్రేయను స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాల్లో రానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందిగామ గ్రామంలో కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారం

– ఉంగరం గుర్తుకు ఓటు వేసి విక్రమ్ గౌడ్‌ను గెలిపించండి: కాట సుధాశ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, పటాన్‌చెరు మండలంలోని నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ గారికి మద్దతుగా, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురా లు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ఈరోజు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి తిరిగి ప్రజలను సమీపిస్తూ, పత్రికా కరపత్రాలను అందజేసిన సుధా గారు గ్రామ అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాల అమలుకు సమర్థుడైన నాయకత్వం అవసరమని చెప్పారు. ప్రజల అభ్యున్నతి కోసం నిలబడగల నాయకుడిగా విక్రమ్ గౌడ్ గారిని అభివర్ణిస్తూ, రాబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు తమ అమూల్యమైన ఓటును వేయాలని గ్రామస్థులను కోరారు. ప్రచార కార్యక్రమానికి మహిళలు, యువత భారీగా స్పందించగా, గ్రామంలో ఎన్నికల వేడి మరింత ఉత్సాహభరితంగా మారింది.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలి

– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 6 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఈనెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల గెలుపుకై అంకిత భావంతో పనిచేయాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. శుక్రవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, కొత్వాల, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కె సాధ్యం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. 2 లక్షల



రైతు రుణమాఫీ,ఎకరానికి రూ//12వేల రైతు భరోసా ,రైతు బీమా, సన్నధాన్యానికి క్వింటాకు రూ//500 బోనస్ వంటి పథకాలను చెపడు తున్నదన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ గృహాలు వంటి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, కొత్వాల, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం,బద్ది కిషోర్, సాధం రామకృష్ణారావు,కాపర్తి వెంకటాచారి ,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వర్లు, తుమ్మల శివారెడ్డి, కొమరరాజు విజయ్, పిట్టల రాము, షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వర్లు, ఆవుల మధు, వాసుమల్ల సుందర్రావు, సాంబయ్య,కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, ధర్మసోత్ ఉపేందర్, అలెక్స్, నాయక్, అశోక్,బండి నాగరాజు,భాషా, చింతల చెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంతాచారి బీసీ రిజర్వేషన్ కోసం ఈశ్వర చారి

– మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరోజు ఆత్మబలి దానం చేసుకున్న అమరుడు విశ్వకర్మ ముద్దు బిడ్డ శ్రీకాంతాచారి, నర్సంపేట ముద్దుబిడ్డ తొగరు రాజ కుమార్ ఆత్మ బలిదానం, ఈనాడు బిసి రిజర్వేషన్ కోసం ఈశ్వర చారి ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగినది బీసీ రిజర్వేషన్ 42% కోసం విశ్వకర్మ ముద్దుబిడ్డ సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగింది కానీ తెలంగాణ ఏర్పాటు సాధనలో మనమే ముందున్నాం ఈరోజు బిసి రిజర్వేషన్లలో విశ్వకర్మ ల మన ప్రాణాలే ప్రాణంగా పెడుతున్నారు కానీ ఏదైనా కొట్లాడి సాధించాలే కానీ ప్రాణాలు ఆత్మ బలిదానాలు చెయ్యడం ముఖ్యం కాదు విశ్వకర్మ బ్రాహ్మణ సోదరులారా మనం ఈ




ప్రపంచానికి సృష్టికర్తలము మనం తలుసుకుంటే ఏదైనా సాధించవచ్చు సృష్టికర్త మన విశ్వకర్మ భగవానుడే కావున సృష్టికి అన్ని మూలాల మనమే కావున ప్రాణాలు అర్పించడం కాదు నిలదీసి కొట్లాడి సాధించాలి కానీ ప్రాణాలను అర్పించిన శ్రీకాంత్ చారి తొగరు రాజకుమార్ సాయి ఈశ్వర చారి తల్లుల హృదయాలను వారి గుండె కోత లాను అర్థం చేసుకొనిఏ బిడ్డ తీర్చలేదు కావున దయచేసి ఇలాంటి ప్రాణ త్యాగాలకు పాల్పడవద్దని కోరుకుంటున్నాను సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని ఆ భగవంతుడు అన్ని విధాలుగా రక్షించాలని అదే విధంగా ఆ కుటుంబానికి విశ్వకర్మ సంఘ పరంగా అన్ని విధాలుగాసహకారాల దించాలని కోరుకుంటున్నాను. విశ్వకర్మ పట్టణ మాజీ అధ్యక్షులు. దేవోజు సదానందం నర్సంపేట

# అంగరంగ వైభవంగా మహా పడిపూజ మహోత్సవం

– నగర సంకీర్తనలు భక్తుల నీరాజనాలు

– హరి హరి క్షేత్రం అర్చకులు వెంకటేశ్వర్లు గురుస్వామి పర్యవేక్షణలో

– పంచలింగాల శివాలయం సన్నిధానములు

ఆత్మకూర్: డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల శివాలయం లో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజను వేద పండితులు హరిహర క్షేత్రం ప్రధాన అర్చకులు అనంతపద్మనాభయ శర్మ, అర్చకులు వెంకటేశ్వర్లు శర్మ సంతోష్ శర్మ గురు స్వామి వేద మంత్రోత్సర్లతోనిర్వహించారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా పడిపూజ కు ముందుగా పంచలింగాల శివాలయములో పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించిన అయ్యప్ప మాల ధారణ దీక్షాపరులు, శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాల స్వామి దేవాలయం దేవాలయము నుంచి అయ్యప్ప మాలధారణ దీక్షాపరులు అయ్యప్ప స్వామితో నగర సంకీర్తన నిర్వహించారు. భక్తులు అడుగడుగునా మంగళహారతులు కొబ్బరికాయలు పండ్లు, మంచినీటి బిందెలతో తీసుకొని వచ్చి అయ్యప్పకు నీలారపించారు. మంగళ హారతిలిచి కొబ్బరికాయలు కోట్టి తనివి తీర అయ్యప్పను వేడుకున్నారు. మేళ తాళాలు భక్తి పాటలు ఆలపిస్తూ





భజనలు చేస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలధారణ దీక్షాపరులు నగర సంకీర్తనలు నిర్వహించారు. పంచ లింగాల శివాలయం కు చేరుకొని పూజలు నిర్వహించి మహా పడిపూజ కార్యక్రమాన్ని వేద పండితులు ముందుగా అయ్యప్పకు పంచ అమృతాలు, గందాభిషేకం, పన్నీరు, నారికేలా, కుంకుమ, బస్పా,అభిషేకాలు, నిర్వహించారు. కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆత్మకూర్ అంతా మారు మోగింది స్వామియే శరణమ య్యప్ప.. శరణు శరణు అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప.. అంటూ భక్తులు అయ్యప్ప నామ స్మరణతో భక్తులు తన్మయం చెందారు. నావ ఎక్కి పోతుంటే నావఅయ్యప్ప నావ సాగిపోతుంది అంటూ అయ్యప్ప భక్తులు పాడుతున్న పాటలకు భక్తులు పారవంశంతో పులకరించిపోయారు. ఈ మహా పడిపూజలో ఆత్మకూరు మండలం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అయ్యప్ప మాల ధారణ దీక్షాపరులు పడి పూజలో పాల్గొని అయ్యప్ప అనుగ్రహానికి పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమం లో గురు స్వాములు శ్రీనివాస్ రెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, కుక్కల చంద్రమోహన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్, బిజెపి పరకాల నియోజకవర్గం కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పలకల మంజుల, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పాపని రవీందర్ తో పాటు గురు స్వాములు మాల ధారణ స్వాములు, ఆత్మకూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిమ్నవర్గాలకు హక్కులు కల్పించిన గోప్ప మహానుభావులు డా. బి.ఆర్. అంబేద్కర్

– రాజ్యాంగ హక్కులు అందిరికీ ఇవ్వాలనే ఆయన ఆశయం – నిమ్న వర్గాలకు ఒక్క వరం

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.6

భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "వర్థంతి" సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆయన ఈ దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ నివాళు లు అర్పించారు. సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ నిమ్న వర్గాల ఆశాజ్యోతి డా. అంబేద్కర్ ని, ఆయన లేనిదే నిమ్న జాతుల అభివృద్ధి, హక్కులు, సమాజంలో అంటరాని వారికి సమాన హక్కులు లేకపోవునని అన్నారు. ఈ సమాజంలో అందరూ సమానులేనని, అందరికి సమాన హక్కులు ఉండాలనే ఆయన ఆశయానికి భంగం కలిగించే విధంగా కొందరు కుహనా వాదులు ఇంకా దళితులను కించపరిచే విధంగా వారి పనులు, మాటలు ఉంటున్నాయని, అలాంటి వారిని సమాజం సహించబోదని హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ విశేష కృషి చేసి, ఈ దేశానికి గోప్ప రాజ్యాంగాన్ని అందించి, నిమ్న జాతులకు



విముక్తి కల్పించారని కోనియాడారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించిన స్థలాన్ని పంచతీర్థ్ కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసి, అంబేద్కర్ గోప్పతన్నాని, చరిత్రను అందరికి తెలియజేసి, గర్వంగా, గోప్పగా స్మరిస్తూ, ఆయన ఆశయ సాధనలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యమై ముందు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి,హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ



ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ నాయకులు బోనగిరి రాజేష్, రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.6

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో సమస్యలను ఎదుర్కొని అవమానాలను తట్టుకొని తన కటోర శ్రమతో సమాజంలో ఒక గొప్ప స్థానాన్ని అదిరోహించిన గొప్ప వ్యక్తి. ఆ తరువాత సమాజంలో ఉన్నటువంటి అసమానతలను రూపుమాపడానికి. సమానత్వాన్ని నెలకొల్పడానికి. ఎంతో కృషి చేశారు. అట్లాగే కులమత బేధాలు లేకుండా లింగ భేదాలు లేకుండా. సమాజమంతా ఒక్కటే అని చాటి చెప్పినటువంటి ఆ మహానీయుడు వర్ధంతి రోజు సామాజిక సమరత



దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. కాబట్టి మనమంతా కూడా ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ ని కొంతమంది ఒకే కులానికి ఒకే మతానికి చెందిన వాడిగా చిత్రీకరిస్తూ అంబేద్కర్ స్థాయిని తగ్గించే కుట్రలు చేస్తున్నారు. కానీ అంబేద్కర్ గారు ఒక కులానికో ,మతానికో చెందిన వాడు కాకుండా అంబేద్కర్ భారతదేశంలో ఒక సంపద, అంబేద్కర్ భారతదేశ యొక్క గౌరవం కాబట్టి భారతదేశంలో ఉన్నటువంటి అందరు కూడా అంబేద్కర్ ని గౌరవిస్తూ వారి యొక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత 77 సంవత్సరాలుగా విద్యార్థి సంఘం అయినటువంటి ఏబీవీపీ కులాలకులను కడిగేద్దాం అంబేద్కర్ గారి ఆశయాలు సాధిద్దాం అనే నినాదంతో ఈ దేశంలో సమానత్వం కోసం పనిచేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర కార్యవర్గ సభ్యుడు సంతోష్, మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కార్యదర్శి అభిలాష్, కళాశాల సంయుక్త కార్యదర్శి అఖిల్,కార్యకర్తలు అజయ్, సురేష్,వెంకటేష్, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# దేశ ప్రజలకు రాజ్యాంగం గొప్ప బహుమతి

- మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున మాల మహా నాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మాట్లాడుతూ దళితులకు రాజాధికారం వచ్చినప్పుడే అంబేద్కర్ కి అసలైన నివాళి అని అన్నారు డాక్టర్ అంబేద్కర్ దళిత పీడిత అణ గారిన వర్గాల అభివృద్ధికి చేసిన కృషిని రాజ్యాంగం లో కల్పించిన అవకాశాలను మహిళలకు ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని సమానత్వం తదితర అంశాలపై అంబేద్కర్ కృషిని కొనియాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బిట్ల శివ శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు లక్కం నాంపల్లి టేకుమల్ల రాజు బర్కుటం తిరుపతి బరిగెల సురేష్



బరిగెల శేఖర్ దోసల ఉపేందర్ బండమీది దేవయ్య రెడ్డిమల్ల రాజనర్సు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నూతన అవకాశాలను సృష్టించుకోవాలి ప్రొఫెసర్. కే అపర్ణ

కామారెడ్డి , డిసెంబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విశ్వ విద్యాలయం సౌత్ క్యాంపస్లో నూతనంగా చేరిన విద్యార్థులకు క్యాంపస్ ను పరిచయం చేస్తూ ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎ స్యూనివర్సిటీ సమన్వయ కర్త ,బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ప్రొఫెసర్ డా.అపర్ణ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులు ఐతే తర్వాత నుంచి చదువుచెప్పే గురువులు ఆదర్శం అన్నారు. అలాంటి గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు. విశ్వ విద్యాలయంలో నూతనంగా చేరిన విద్యార్థులకు విశ్వ విద్యాలయంలో ఉండే అవకాశాలను ఉపయోగించు కోవాలని భవిష్యత్ను నిర్మించుకోవాలని పిలుపు నిచ్చారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను చదివిస్తున్నారని, వాళ్ల కష్టాలను గుర్తించాలని అన్నారు. ఇప్పటినుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకోసం తగిన లక్ష్య సాధనతో పని చెయ్యాలని అన్నారు. ప్రపంచీకరణ దృష్ట్యా ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ఉద్యోగాలను సృష్టించుకోవాలని, తద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మనం మరి కొంతమందికి ఉపాధి కల్పించేలా తయారు కావాలని అన్నారు. ఉన్నత విద్యాసంస్థలలో చదివి



కూడా స్వంత వ్యాపారాలు చేస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని అవకాశాలు సృష్టించుకోవాలని అన్నారు. అందుకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించు కోవాలని అన్నారు. అందులైన మహిళలు క్రికెట్ ప్రపంచ కప్ సాధించారని, వికలాంగురాలైన అరుణిమా సిన్హా ఎవరెస్ట్ అధిరోహించారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ అందించే సౌకర్యాలను ఉపయోగించు కొని ఎదగాలని అన్నారు. ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలను అందిస్తున్నామని అన్నారు. ఇక్కడి అధ్యాపకులు అన్ని రకాలుగా అనుభవం కలిగిన వారని తెలిపారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్,జియో ఇన్ఫర్మాటిక్స్ లాంటి కోర్సు లకు అధునాతన ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. అధునాతన లైబ్రరీ సౌకర్యం ఉందన్నారు. కాబట్టి విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానానికి



ఎదగాలని పిలుపునిచ్చారు. గతంలో ఇక్కడ చదువు కున్న విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో మంచి ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. కొంత మంది సైంటిస్ట్ లుగా స్థిర పడ్డారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం డా.నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లు డా.సునీత, డా.యాలాద్రి, డా. సరిత పిట్ల ఫిజిక్స్ హెడ్ డా.మోహన్ బాబు, సోషల్ వర్క్ హెడ్ డా.అంజయ్య బండెల,కెమిస్ట్రీ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.నాగరాజు, ఫిజిక్స్ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా.హరిత లక్కరాజు, అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ, డా.సంతోష్ గౌడ్ డా.పోతన్న, శ్రీకాంత్ వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి కృపతో జీవితంలో వెలుగు నిండాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6:

అయ్యప్ప స్వామి కృపతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రతి భక్తిని జీవితంలో వెలుగులు నిండాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి గజానన అపార్ట్మెంట్స్ నందు నిర్వహించిన అయ్యప్ప మహపడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రియాలను నిగ్రహించుకొని అయ్యప్ప స్వాములు మండల రోజుల పాటు నిర్వహించే కఠిన దీక్షలలో అయ్యప్ప దీక్ష ఒకటని, అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చర్యలు ఉంటాయి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , డిసెంబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో మూడు దశలలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అన్ని దశల ఎన్నికలు పూర్తయ్యే వరకు అమలులో కొనసాగు తుందని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రవర్తనా నియమావళి మూడవ దశ ఎన్నికలు పూర్తయ్యే వరకు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన తేదీ వరకూ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొదటి దశ, రెండవ దశల్లో ఎన్నికైన సర్పంచ్ , వార్డు మెంబెర్ అభ్యర్థులు లేదా ఇతరులు కూడా, మూడవ దశ ఎన్నికలు, పరోక్ష ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రవర్తనా నియమావ ళిని ఉల్లంఘించరాదన్నారు. ఎవరైనా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు.

## ఎన్నికల ఫిర్యాదులు, సందేహాల నివృత్తికి కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డిడిసెంబర్ 06(తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి..

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్లను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ఫిర్యాదులు, సందేహాలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 - 276155 ,హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ 8125352721 లలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## జగన్నాథపురంలో బోణీ కొట్టిన కాంగ్రెస్

- 12వ వార్డు సున్నం మంగమ్మ ఏకగ్రీవం



అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 6, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, జగన్నాథపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ 12వార్డ్ మెంబర్ సున్నం మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవానికి సహకరించిన జగన్నాథపురం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు వార్డులో ఉన్న ప్రతి ఓటర్లకు సున్నం మంగమ్మ ధన్యవాదాలు తెలియజేశారు. సున్న మంగమ్మ భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగేష్ మాట్లాడుతూ అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థి అయిన కుంజా వినోద్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఎరువుల గోదాములను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 6.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘ పరిధిలో ఉన్న రాంపూర్ గోదాం, ఎత్తోండ వ్యవసాయ సహకార సంఘ గోదాంను జిల్లా వ్యవసాయ ఇంచార్జ్ అధికారి వీరస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా గోదాంలో ఉన్న ఎరువుల నిలువలను రిజిస్టార్లను బిల్ బుక్కులను పరిశీలించారు. యాసంగి సీజన్ వరి నాట్లు ప్రారంభం కావడంతో కాంప్లెక్స్, యూరియా ఎరువుల కొరత రైతులకు లేకుండా చూడాలని సహకార సంఘాల సీఈఓ లను ఆదేశించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి రాజు కొత్తపల్లి సీఈవో కమలేష్, ఎత్తోండ సీఈఓ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందజేసి గొప్ప మనసు చాటుకున్న డాక్టర్ రాజునాయక్

యాచారం డిసెంబర్ 06 ( తెలంగాణ పత్రిక):



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి డాక్టర్ రాజు నాయక్ తన గొప్ప మనసును చాటుకున్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ల లక్ష్మమ్మ గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ తన మానవత భావాన్ని చాటుతూ మృతురాలి కుటుంబానికి తన వంతుగా రూ. 10,000 -/ రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం, మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కాలనీ వాసులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పరిశీలకురాలు

ముధోల్:06డిసెంబర్(తెలంగాణ పత్రిక)



స్థానిక సంస్థల గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ల శుక్రవారంతో ముగిశాయి. దీంతో శనివారం జిల్లా ఎన్నికల పరిశీలకురాలు అయేషా మస్రత్ ఖానం మండలంలోని తరోడ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు దాఖలు చేసిన నామీనేషన్ల వివరాలను ఆర్వోఏను అడిగి తెలుసుకున్నారు. పోటీ చేసే అభ్యర్థుల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. అభ్యర్థుల తిరస్కరణలు పరిశీలించారు. అనంతరం తరోడ నర్సరీని పరిశీలించి మొక్కల పెంపకం వివరాలను ఎంపీడీవో లవ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈమె వెంట ఎంపీఓ శివకుమార్, సూపరింటెంట్ అశోక్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి సేవలో శంభీపూర్ క్రిష్ణ..



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీ బీఆర్ఎస్ నాయకులు మణి వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దయతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, నాయకులు అశోక రెడ్డి, అంజి రెడ్డి, రాజీ రెడ్డి, దుర్గారావు మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## "సఖి" ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే...




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6:**

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీ కన్వెన్షన్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సఖి ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులను అర్థం చేసుకుంటూ వ్యాపారాభివృద్ధిలో నూతన ఉత్పత్తులను రూపొందించడంలో ఎగ్జిబిషన్ లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కి ఘన నివాళులు.




**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రికా డిసెంబర్ 6.**

రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యానికి పునాది వేసి, సమాజానికి అనేక హక్కులను అందించిన అంబేద్కర్ స్ఫూర్తిని స్మరించుకున్నారు. జోహార్ అంబేద్కర్, కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలను అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ, జయ, హరి, కుమారి, కళ్యాణి, దేవి, నరసింహ రావు, రెడ్డి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాము పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి , డిసెంబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోదాం ను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. క్వార్టర్లీ తనిఖీలో భాగంగా శనివారం ఈ బియ్యంగోదాం ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను , సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవోవీణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి యంసిపిఐ(యు) నాయకత్వం ఘన నివాళి

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 6.**

ఈరోజు మియాపూర్ నడిగడ్డ తండా లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని యంసిపిఐ(యు)పార్టీ మియాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షుతన రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు )రాష్ట్ర నాయకులు తాండ్ర కళావతి, డి లక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల అభ్యున్నతి కోసం,మనుధర్మాన్ని తుద ముట్టించడం కోసం,సమాజంలో దళితులు గౌరవంగా బ్రతకడం కోసం, సమాజంలో మహిళ లు ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదగడం కోసం అంకితం చేశాడని, రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపర్చడాని, అగ్రవర్ణాల పై ఆయన ఎన్నో పోరాటాలు జరిపాడని, గుడిమెట్లు,బడిమెట్లు ఎక్కే



వీలు కల్పించాడని,మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రాన్ని మంటల్లో కలిపాడని, బహుజన రాజ్యం రావాలని కలలు కన్నాడని,సమాన హక్కులు ప్రతిమనిషికి అందించాలని కోరాడని, ఈ దేశంలో అంటరానితనం పోవాలని అహర్నిశలు కృషి చేశాడని,ఆ మహనీయుని స్ఫూర్తితో ఆయన ఆశయ బాటలో పయనించాలని, భారతదేశంలో నేటి జనాభాలో 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థిక, సామాజిక,విద్య రాజకీయపరంగా వెనుకబడి ఉన్నారని, ఈ పాలకవర్గాలు బహుజనులను సామాజిక, ఉద్యోగ,ఆర్థిక రంగాలలో వారు తీవ్రంగా అణచివేతకు గురవుతున్నారని, రాజ్యాధికారం సాధించుటకు, మన హక్కులను అడుక్కుంటే రావు.పోరాడితేనే వస్తాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు మన హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో బహుజనులంతా ఏకమై పోరాటం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు)పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి టీ అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు వి తుకారాం నాయక్, పల్లె మురళి, సభ్యులు యార్లగడ్డ రాంబాబు, దళిత సంఘ రాష్ట్ర నాయకులు లాలయ్య, నడిగడ్డ తాండ స్థానిక నాయకులు, నాయిని రత్న కుమార్, సుధాకర్, ఆంజనేయులు, గుగులోత్ రవి నాయక్, అబ్రహం,కమలాకర్, విల్సన్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ముధోల్ బ్రహ్మశ్రీ సుబ్బారావు స్వామిచే పూజలు

**– పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**ముధోల్:06 డిసెంబర్ (తెలంగాణ పత్రిక)**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ని శ్రీ పశు పతినాథ్ ఆలయ ఆవరణలో అయ్యప్ప నామస్మరణతో ముధోల్ మార్మోగింది. శనివారం ముధోల్ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మహాపడిపూజ మహోత్సవ ఘనంగా కన్నుల పండుగగా జరిగింది. గురుస్వామి బ్రహ్మశ్రీ సుబ్బారావు ఆధ్వర్యం లో అయ్యప్ప స్వామికి పంచామృ తాలతో అభిషేకం చేశారు.గణ పతి, సుబ్ర హ్మణ్యం, కుమార స్వామి చిత్రపటాలను అలంక రించారు.దీంతో గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ మోక్షానికి మార్గమనితెలిపారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో సకల రోగాలు దూరం అవుతాయని వెల్లడించారు. నియమనిష్ఠలతో అ య్యప్ప మాలను ధరించిన వారికి స్వామి వారి



ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. గురుస్వామీ పోతన్న యాదవ్ ఆధ్వర్యంలో పవన్ పటేల్, గోసుల రాజు, సాయినాథ్ (18వ నరికేళ )దీక్షచే పట్టడం తో వారికి అయ్యప్ప అనుగ్ర హం ఎల్లప్పుడూ ఉంటుం దని పేర్కొన్నారు. మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. ముధోల్తో పాటులోకేశ్వరం, భైంసా, తానూర్ ,



బాసర, తోపాటు పక్క రాష్ట్ర మైన మహారాష్ట్ర నుండి అయ్యప్ప స్వాములు మహా పడిపూజకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తుల ందరికీ భిక్ష కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అనిల్, బాలాజీ, మూడ సురేందర్, గంగాధర్ దప్పు,రాజేశ్వర్,భూషణ్, నరేందర్ తోపాటు స్వాములు పాల్గొ న్నారు.

# బిఆర్ఎస్‌తో బిజెపి పొత్తు అనేది విష ప్రచారం

**– బిఆర్ఎస్ తో బిజెపికి ఎలాంటి పొత్తు లేదు**
**– బిజెపి అభ్యర్థులను గెలిపించాలి**
**– బిజెపి జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి**

**ఆత్మకూరు : డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక):**

స్థానిక ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకొని పోటీ చేస్తున్నామని చేస్తున్న విషప్రచారాన్ని తిప్పి కొట్టి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలనుసంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వంగాల సమ్మిరెడ్డి, వంగాల బుచ్చిరెడ్డి మాజీ సర్పంచ్ పలకల మంజుల పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారని వారి పైన క్రమశిక్షణ చర్యలు తీసు కోవాలని మండల బిజెపి కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. అనంతరం



జరిగిన సమావేశంలో సంతోష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ టిఆర్ఎస్ పార్టీతో బిజెపికి పొత్తు లేదని టిఆర్ఎస్ మునుగుతున్న పడవ లాంటిదని ఆయన అన్నారు. కొంతమంది బిజెపి పేరు చెప్పు కొని టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డికి అమ్ముడు పోయారని ఆయన విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధిష్టానం ఖచ్చితమైన ఆదేశాలతో పనిచేస్తుందని పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే ఎంతటి వారినైనా క్షమించేది లేదని అవసరమైతే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని బిజెపి రాష్ట్రంలో బలోపేతం అయిందన్నారు. బిజెపి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం మద్దతు తెలియజేయడం జరిగింద న్నారు. బీసీ మహిళలైన బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆత్మకూరు మండల ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పిటిసి టింగిలికారి సత్యనారాయణ కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం, బలవంతుల రాజు, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి నాయకులు ఏదిలాపురం శ్రావణ్ , మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి కళ్యాణ్, భయ్యా రామ,రాజు మహిళా నాయకురాలు వేముల శ్రీలత, భయ్యా మాలగాం తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న చలి తీవ్రత

–మొదటిపేజీ తరువాయి: మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నితీశ్ కుమార్

–మొదటిపేజీ తరువాయి:

ప్రత్యేకంగా అభినందన లేఖను పంపింది. ఒకే వ్యక్తి ఒక రాష్ట్రాన్ని పదిసార్లు పాలించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే అరుదైన ఘనత అని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తన లేఖలో పేర్కొంది. "1947 నుంచి 2025 మధ్య కాలంలో పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తొలి వ్యక్తిగా నిలవడం భారతదేశానికి గర్వకారణం. ఇది మీ అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి నిదర్శనం. బీహార్ ప్రజలు మీపై ఉంచిన విశ్వాసానికి ఈ అసాధారణ విజయం తార్కాణం" అని ప్రశంసించింది. సుపరిపాలన, అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం నితీశ్ కుమార్ చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆ సంస్థ కొనియాడింది. ఆయన నాయకత్వ పటిమ వల్లే పదేపదే ప్రజల మన్ననలు పొందుతున్నారని వివరించింది. ఈ అరుదైన గౌరవం దక్కడంతో నితీశ్ కుమార్‌కు పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## వెనిజులా లక్ష్యంగా అమెరికా దాడులు

–మొదటిపేజీ తరువాయి:

రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది. అమెరికా చర్యలు తమ పభుత్వాన్ని కూల్చివేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సాగనీయమని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఆధునిక వసతులతో పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

**– పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**– 35 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

ఆసియా లోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో విద్యార్థుల కు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభించాలన్న సమున్నత లక్ష్యంతో దశాబ్ద కాలం పాటు కృషిచేసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జెకె ఫెన్నార్ మరియు కిర్బీ పరిశ్రమల సౌజన్యంతో 35 లక్షల రూపాయల తో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం జీవో జారీ కాగా ప్రస్తుత ప్రభుత్వంలో కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రారంభమైన మొదటి సంవత్సరంలో



విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిగ్రీ కళాశాలలో క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ సైతం అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కు రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకుని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ ను తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనికోరారు. కంప్యూటర్ ల్యాబ్ కోసం 35 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులు కేటాయించిన జెకె ఫెన్నార్, కిర్బీ పరిశ్రమ



యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబంలో నుండి వచ్చిన తమకు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సౌకర్యాలు అందించడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జెకె విన్నర్ పరిశ్రమ సి ఎస్ ఆర్ ప్రతినిధి సర్వేష్ అమృత్, కిర్బీ హెచ్ఆర్ ప్రతినిధి నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి రైల్వే స్టేషను పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా రైల్వేస్టేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం ఆయన రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ అమృత్ స్కీం కింద ప్రధాని మోదీ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేశారని పనులు కొనసాగుతున్నాయన్నారు. మడిగెలు తొలగిస్తే అభివృద్ధి విషయంలో ప్రజలు సహకరిస్తే వందేళ్ల



భవిష్యత్తు కనిపిస్తుందని తెలిపారు. రైల్వే స్టేషన్ గోడను ఆనుకుని ఉన్న కోకలు, మడిగెలు తొలగిస్తే ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. స్టేషన్ రోడ్డు మధ్యలో రైల్వే స్టేషన్లోకి ఎంట్రన్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ మంత్రిని కోరారు. మడిగెలలో వీధి విక్రయాలు చేస్తున్న వారు తన వద్దకు వచ్చినప్పుడు కూడా షాపులు తొలగించాలని చెప్పినట్టు గుర్తు చేశారు. షాపులను ఖాళీ చేసి రైల్వేకు అప్పగించాలన్నారు. పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఉన్న మున్సిపల్ స్థలంలో 41 మడిగెలు, గంజ్ స్కూల్ వద్ద ఉన్న మున్సిపల్ స్థలంలో 75 మడిగెల నిర్మాణం జరుగుతుందన్నారు. అందులోకి వీధి విక్రయదారులను తరలిస్తామన్నారు.

## బెల్లాల్ గ్రామపంచాయతీ సర్పంచిగా దేవ సోత్ సంజీవ్ సర్పంచిగా భారీ మెజార్టీగా గెలిపించాలి

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. డిసెంబర్ 6.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బె ల్లాల్ గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా దేవ సోత్ సంజీవ్ బరిలో ఉన్నారు ఆయనకు ఏదైతే ఎన్నికల అధికారి కేటాయించిన గుర్తు ఉందో ఆ యొక్క గుర్తు చూపించుకుంటూ గత నాలుగు రోజులుగా గ్రామంలో ప్రచారం చేయడం అలాగే తమ గ్రామ ప్రజలకు ఏ ప్పుడు అందుబాటులో ఉంటానని గతంలో కుల సర్పంచ్ గా చేసినా అనుభవం తనకు ఉంది కావున గ్రామ ప్రజలు తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బెల్లాల్ గ్రామంలో ఏవైతే పెండింగ్ పనులు ఉన్నాయో వాటిని గెలిచిన అనంతరం పరిష్కరిస్తానని ఆయన మాటల్లో చెప్పారు.అయితే వార్డు ప్రచారంలో వెళ్ళినప్పుడు గ్రామ ప్రజలు గెలిస్తే గ్రామానికి




అభివృద్ధి ఎలా చేస్తావు అని అడగడం జరిగింది నేను గెలవగానే గ్రామంలో శివాజీ విగ్రహం పెట్టడం జరుగుతుంది. గ్రామంలో ఏదైతే చెట్లు బాగా మొలవడం పిచ్చి మొక్కలు మొలిచాయి కాబట్టి వాటిని క్లీన్ చేయడం మరియు మొరం పోయడం జరుగుతుంది ఎన్ఎస్ఎఫ్ ల్యాండు ఐదు ఎకరాలు సబ్స్టేషన్ దగ్గరలో ఉంది గెలిచిన తర్వాత ఆ యొక్క పనిని పూర్తి చేయిస్తాను బెల్లల్ గ్రామంలో గతంలో ఇందిరమ 500 అందులో 250 మంది నివాసం ఉంటున్నారు. ఆ ఇళ్లలో ఉంటున్న ప్రజలకు మీటరు సౌకర్యం లేదు. ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందో ఇప్పుడు ప్రస్తుతం 16. ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. తమ గ్రామంలో ఉన్న కులాలకు మతాలకు అతిథిగా పనిచేస్తాను. ముఖ్యంగా బెల ల్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ ను నిర్మించి ఇస్తాను గ్రామంలో ఎటువంటి ప్రాబ్లంస్ ఉన్న మా గ్రామ ప్రజలకు అందుబాటులో ఎప్పుడు ఉంటానని వారి శ్రేయస్సు కోసమే నేను పని చేస్తానని బెల్లాల్ గ్రామపంచాయతీ తరఫునుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఇలా చెప్పడం జరిగింది దయచేసి ప్రతి ఒక్కరూ నాకు ఓటు వేసి గెలిపించాలని ఆయన వేడుకుంటున్నారు.

# జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలకు యాదగిరి సహస్ర ఎంపిక

**– అభినందించిన ఎన్నారై రాజ్ కుమార్**

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 06 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన సహస్ర ఇటీవల జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటిల్లో పాలుగొని మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనారు ఇ నెల 1నుండి 3 వరకు కామారెడ్డి జిల్లా జుక్కల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటిల్లో 30kg విభాగంలో బంగారు పతకం సాధించి న్యూ ఢిల్లీ లో జనవరి 10 నుండి జరుగు జాతీయ



స్థాయిస్కూల్ గేమ్స్ కుస్తీ పోటిల్లో పాలుగోంటారు. మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాల లో 7వ తరగతి చదువు తున్న సహస్ర యాదగిరి తేజన్ 52కెజి ల విభాగంలో రెండో స్థానం సాధించిన అన్న చెల్లల ను ఉమ్మడి వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ శాలవాలతో సన్మానం చేసి అభినందించారు వీరికి రెజ్లింగ్ అసోసియేషన్ తరుపున నా తరుపున ఎలాంటి ప్రోత్సాహాన్ని అయిన అందిస్తామని తెలిపారు, జెడ్పిహెచ్ఎస్ ఇంచార్జి హెచ్ఎం పిడి ఐలయ్య ఉపాధ్యాయ బృందం సన్మానం చేసి అభినందనలు తెలిపారు ఇ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సుధాకర్ ప్రమోద్, శ్రీధర్, శెంకర్, చాందు పాషా పాలుగోన్నారు.

# టీజీవీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళలు

తెలంగాణ పత్రిక : డిసెంబర్ 6 బోధన్ పట్టణం :

బోధన్ పట్టణంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్వర్యంలోని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం రోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి. టీజీవీపీ బోధన్ డివిజన్ కార్యదర్శి మాదరోళ్ల నిఖిల్ పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాదరోళ్ల నిఖిల్ మాట్లాడుతూ భారతదేశ చరిత్ర ముఖ్యమైన వ్యక్తులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముఖ్యులని తెలిపారు.1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ సమాజంలో ఎన్నో అవమానాలు కష్టాలను అనుభవించి కుల విచక్షణ పై పోరాటాలు త్యాగాలు చేసి అంటరానితనాన్ని రూపుమాపినారు. దళిత వర్గాల అంటరా



నితనికి,మహిళా స్వేచ్ఛ కొరకు, కుల నిర్మూలన కొరకు, వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ పరిపాలన కోసం రాజ్యాంగా అనే గొప్ప గ్రంధాన్ని రాసి దేశానికి ఒక దిక్సూచిగా దిశా నిర్దేశం చేసిన దేశ సంఘ సంస్కర్తగా రాజ్యాంగం నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అని తెలిపారు. రాజ్యాంగం దేశ ప్రజలకు ఒక గొప్ప బహుమతినీ అందరికీ సమాన విద్య



ఆరోగ్యం ఉపాధి, రక్షణ, నివాసం భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి “సింబల్ ఆఫ్ నాలెడ్జ్”గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సాయి కిరణ్, కేశవ, రామ్, శివ, సుర్జిత్ సింగ్, సాయినాథ్, వరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర్ చారికి సిపిఐ నేతల నివాళులు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6:

బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మహత్యకు పాల్పడి మరణించిన సాయి ఈశ్వర్ చారికి సిపిఐ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన భౌతిక దేహానికి పూలమాలలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ “ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో, పోరాటం ద్వారా మాత్రమే హక్కులు సాధించగలమన్నారు.ఇలాంటి నిర్ణయాలకు ఎవ్వరు పాల్పడ వద్దని, సాయి ఈశ్వర్ చారి కుటుంబానికి సిపిఐ అండగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్, సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, కే. వెంకటేష్, భీమేష్, శ్రీనివాస్ చారి, ప్రభాకర్, సంజీవ్, వంశీ, నరసింహ, జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



భిక్కనూరు, డిసెంబర్ 06 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని సిద్ధిరామేశ్వర నగర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు, మాతృభాష లో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు, దానిలో భాగంగా రెండవ తరగతి ఐదవ తరగతి విద్యార్థులు అనన్య, అన్వేష్ ,జస్వంత్, లక్షణ ,కృతిక పాఠ్యాంశాన్ని పద్యాలను చదివించి వారిని అభినందించారు, అంతే కాకుండా విద్యార్థుల వర్క్ బుక్స్ ,పరీక్ష పత్రాలు, రిజిస్టర్లను పాఠశాల పరిశుభ్రతను విద్యార్థులకు అందిస్తున్నటువంటి రాగిజావ ,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు కల్పన, సహా ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

## బల్గెర గ్రామంలో బాసు హనుమంతు నాయుడు గారు బలపరిచిన అభ్యర్థి శ్రీ సాకే డేవిడ్ గెలిపించాలి,



డిసెంబర్ 06 తెలంగాణ పత్రిక

ఈరోజు గట్టు మండలం గ్రామంలో బిఆర్ఎస్‌పార్టీ, బాసు హనుమంతు నాయుడు గారు బలపరిచిన అభ్యర్థి శ్రీ సాకే డేవిడ్ గారిని వారి ఆదేశాలు మేరకు గ్రామాల్లోని బీసీ కాలనీలో పార్టీ నాయకులు బాసు గోపాల్, గారితో కలిసి, సర్పంచ్ అభ్యర్థి శ్రీ సాకే డేవిడ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లిబ్యాలెట్ లోని సీరియల్ నెంబర్ 5 లేడీ పర్స్ గుర్తు పై ఓటు వేసి, గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మొగిలి కిష్టప్ప, బాసు బొజ్జయి నాయుడు రాజు, నల్లారెడ్డి, పూజారి శీను రాజగోపాల్ ,బెంజిమెన్, చిన్న సంతు,మాజీ సర్పంచ్ సామెలు,శాంతప్ప,పెద్ద సామెలు, హెడ్మిన్, పంది శివప్ప,మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో దళిత బహుజనులు ఏకం కావాలి

నల్లబెల్లి డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక



మండల కేంద్రమైన నల్లబెల్లిలో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బానోతు సారంగ పాణి, మాజీ సర్పంచ్ నానెబోయిన రాజారాం, అణగారిన వర్గాలఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, ఎంఆర్పీఎస్ మండలఅధ్యక్షుడు నాయకులు పరికి రత్నం, మాజీ ఎంపీటీసీలు జన్ను జయరాజు, వైనాల వీరాస్వామి, నాగెళ్ళి ప్రకాష్, నాగెళ్ళిబాబు, మాటూరి హారీష్, తంగెళ్ళవేణు, పరికి పవన్, మనుగొండ సూర్య పవన్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దళిత బహుజనులు ఏకం కావాలని రాజ్యాధికారం సాధించాలని నినదించారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో హెూంగార్డుల పాత్ర వెలకట్టలేనిది

-కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి , డిసెంబర్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శాంతి భద్రతల పరిరక్షణలో హెూంగార్డుల పాత్ర వెలకట్టలేనిదని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. హెూంగార్డుల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో హెూంగార్డ్స్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ రాజేష్ చంద్ర గౌరవ వందనం స్వీకరించారు. హెూంగార్డులు ప్రదర్శించిన పరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డుల సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. దేశ భద్రత, శాంతిభద్రతలు, అత్యవసర పరిస్థితుల్లో వారు అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని పేర్కొన్నారు. 1946లో బొంబాయిలో ప్రారంభమై 1962 చైనా దాడుల అనంతరం దేశవ్యాప్తంగా స్వచ్ఛంద దళాలందరినీ ఒకే సంస్థగా ఏకంచేసి బలోపేతం చేసిన హెూంగార్డ్స్ వ్యవస్థను ప్రస్తావిస్తూ, జిల్లాలో చేపట్టిన పలు సంక్షేమ చర్యలను వివరించారు. జిల్లా ఏర్పాటు నుంచి మెడికల్ గ్రాంట్లు, కరోనా సమయంలో ప్రత్యేక సహాయం, సహజ, ప్రమాద మరణాలపై ఎక్స్‌గ్రేషియా, ఫ్యూనరల్ ఛార్జీలు, వెల్ఫేర్ గ్రాంట్లు అందించడం వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## గంభీరావుపేట్ లింగన్నపేట పెద్దమ్మ గుడి మూలమలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.

- ఒకరికి తీవ్ర గాయాలు..
- ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడం వలన కొత్తపల్లి వాసికి గాయాలు..
- సకాలంలో స్పందించిన 108 సిబ్బంది..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం లింగన్నపేట గ్రామ పెద్దమ్మ గుడి మూలమలుపు దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడం జరిగింది గంభీరావుపేట్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దమ్మా దేవి రెడ్డి (48)అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గంభీరావుపేట్ మండలంకు చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది, ఈఎంటీ (ఈఎంటి) సత్తయ్య పైలట్ సాయికృష్ణ, త్వరగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు గాయపడిన దమ్మ దేవిరెడ్డి ను మెరుగైన వైద్యం కోసం ఆలస్యం చేయకుండా బాధితుడిని సిహెచ్ సి మండల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం దమ్మ దేవి రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.

## ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా:

- సర్పంచ్ అభ్యర్థి కోమటి సాలె కల్పన దశరథం




పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 06:(తెలంగాణ పత్రిక):

ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని పాపన్నపేట మండలం నార్సింగి గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి కోమటి సాలె కల్పన దశరథం అన్నారు.శనివారం రోజు గ్రామంలోని పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే నార్సింగి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. తమ అమూల్యమైన ఓటును “ఉంగరం గుర్తు”పై వేయాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తమ వెంట గ్రామంలోని పెద్దలు యువత వీరికి మద్దతు పలికారు. ఆయన వెంట వార్డు అభ్యర్థులు ఉప్పరీ లక్ష్మీ,ఉప్పరి యాదమ్మ, ఊరటి రాజు,చాకలి దుర్గా ప్రసాద్,వడ్ల మధు ప్రియా రమేష్,వడ్ల మల్లేశం,కుర్మ సంగమేష్,ఎరుకల అశోక్,జిన్న రవి,మంగలి నాగమణి, గండ్ల నర్సమ్మ,గజేంద్రుల కిస్తమ్మ, దారయ్య, రమేష్, సుధాకర్, పెంటయ్య, రాజు, యాదయ్య, పద్మయ్య, సంజీవులు, జోగయ్య, విశ్వనాథం,అనిల్, సురేష్,తదితరులు ఉన్నారు.

## ఈశ్వరాచారి ఆత్మాహుతికి మోడీ, రేవంత్ ప్రభుత్వాలే బాధ్యత వహించాలి.

- చింతకింది కుమారస్వామి. జిల్లా ప్రధానకార్యదర్శి.
- బీసీ హక్కుల సాధన సమితి.

నల్లబెల్లి డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)



అడగకున్నా అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10% రిజర్వేషన్లు ఇచ్చిన మోడీ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా ద్రోహం చేసిన కారణంగానే ఈశ్వర చారి ఆత్మహూతీ చేసుకోవడం జరిగిందనీ కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి అంబేద్కర్ సెంటర్లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వర చారి చిత్రపటానికి తెలంగాణ దళిత విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కడియాల క్రాంతి కుమార్,మాటూరి హరీష్ ,బత్తిని ఓదేలుతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ, అధికారంలోకి వస్తే జనాభా లెక్కలతో పాటు కులగణన చేసి బీసీల వాటా బీసీలకు ఇస్తామనీ 2014 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి కేంద్రంలో బీసీల ఓట్లతో అధికారంలోకీ మోడీ బీజేపీ ప్రభుత్వం, గడిచిన పదకొండు ఏండ్ల నుంచి బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి, చట్టసభలో, బడ్జెట్లో,రిజర్వేషన్లు ఇవ్వకపోగా , కనీసం బీసీలకు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయకుండా బీసీలకు ద్రోహం చేయడమే కాకుండా, అగ్రకులాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10ఇచ్చిన మోడీ, తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన 42శాతం రిజర్వేషన్లు ఆమోదించకుండా తమ ప్రభుత్వం అగ్రకులాల పక్షపాత ప్రభుత్వం అనీ మోడీ బుజువు చేసుకొన్నారన్నారు. బీసీల ఓట్లకోసం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ ప్రకారం అసెంబ్లీలో చట్టం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చేందుకు మోడీ ప్రభుత్వం మీదా ఒత్తిడి తేకుండా, నిన్న నర్సంపేట బహిరంగ సభలో రాష్ట్ర అభివృద్ధికి ఢీల్లీనీ ఢీ కొడతా అంటున్నాడనీ, మరీ బీసీ రిజర్వేషన్ల బిల్లును సాధించడానికి ఎందుకు ఢీ కొనడం లేదన్నారు. బీసీల ఓట్ల కోసం మాత్రమే అన్ని పార్టీలు హామీలు ఇస్తూ తర్వాత బీసీలకు వెన్నుపోట్లు పొడుస్తున్నారు. రిజర్వేషన్ల బిల్లు సాధించకముందే ఎన్నికలకు పోవడంతో పాటు, విద్య ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు రాకుండా చేసినందుకు మనస్థాపంతో ఆత్మబలిదానం చేసుకొన్న ఈశ్వరాచారి మరణం సాక్షిగా బీసీలంతా అగ్రకుల పాలకవర్గ పార్టీల కుట్రలను ఎదుర్కోవాలన్నారు. ఈశ్వరాచారి కుటుంబానికి బీసీ సంఘాలు అండగా ఉంటాయన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అగ్రకుల పార్టీల వెనకున్న బీసీలను ఒకే వేదికపై తేవడానికి ప్రతీ బీసీ కృషి చేయాలే కానీ, ఆత్మబలిదానాలు చేసుకోకూడదనీ , రాబోయే రోజుల్లో బలమైన బీసీ ఐక్య ఉద్యమాన్ని నిర్మించి రాజ్యాధికారంలోకి రావడమే ఈశ్వరాచారికి ఇచ్చే ఘణమైన నివాళి అన్నారు.

## కరపత్రిక విడుదల చేసిన ఐఎఫ్టియు, జిల్లా ప్రధాన కార్యదర్శి, జమ్మిచేడు కార్తీక్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)06



డిసెంబర్ 8వ తారీఖున జిల్లా కేంద్రం వాల్మీకి భవన్లో జరగబోయే మహాసభను జయప్రదం చేయండి. గద్వాల్ జిల్లా కేంద్రంలో ఐఎఫ్టియు ఆఫీసులో కడపత్రిక విడుదల చేస్తూ జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 8 గంటల పని విధానమే కొనసాగించాలని, 2024 జనాభా ప్రకారం ఉద్యోగ సిబ్బందిని నియమించి పని ఒత్తిడి తగ్గించాలని, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని అన్నారు. పెరిగే ధరలకు కనీస వేతనాలు 26,000 కు సవరించి అమలు చేయాలి అన్నారు. పని భారం తగ్గించాలి అదునపు భారం తగ్గించాలి అధునిక సిబ్బందిని నియమించాలి సిబ్బందిని నియమించాలి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు తొలగించడం ఆపాలి అని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులకు రెగ్యులర్ రేట్ చేయాలి తెలిపారు.ప్రమాద మరణానికి 30లక్షల రూపాయలు కల్పించాలి సహజ మరణానికి ఐదు లక్షలు బీమా కల్పించాలి. కనీస వేతనాలు హీరో 68 జీవోలను వెంటనే విడుదల చేయాలి విడుదల చేసిన ఐదు జీవులు 21 నుండి 25 లను వెంటనే రాజపత్రం ముద్రించాలి అని అన్నారు. కార్మికుల సమస్యల కోసం పోరాడుతూనే, కార్మికుల వేతనాలు రెగ్యులర్గా చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వర్తింపచేయాలని, అక్రమ తొలగింపులు ఆపాలని అనేక సమస్యలపై ఎన్నెన్నో ఆధ్వర్యంలో ఆందోళనలు చేయడం జరిగిందని దాసి తెలిపారు. కార్మికుల సమస్యలు తీరని పక్షంలో సెక్రటేరియట్ ముట్టడిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని బాలలక్ష్మిని ఆశీర్వదించండి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 6





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శుక్రవారం రోజున నామినేషన్ల పర్వం ఘట్ట ముగిసింది అందులో భాగంగా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా కార్యదర్శిగా మేజర్ గ్రామపంచాయతీకి గతంలో ఐదు సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించి ఈ గంభీరావుపేట అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి ఆడపడుచు గాండ్ల బాలలక్ష్మికి కాంగ్రెస్ పార్టీ తరఫున మండల కాంగ్రెస్ వారికి బలపరచడంతో పాటు మద్దతు తెలియజేస్తూ ఉన్నాం గంభీరావుపేట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడంలో మేమందరం కూడా ముందుంటామని తెలియజేసుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ అందరికీ తెలుసు పేద బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో వెలుగు నింపడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ విధమైనటువంటి సంక్షేమ పథకాలు మరి ముఖ్యంగా మహిళా సోదరీమణులకు ఏ విధమైన సంక్షేమ కార్యక్రమాలతోటి ప్రతి మహిళకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కోటి మహిళలకు కోటీశ్వరులు చేయాలని ఆలోచన కొద్దీ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు మంత్రివర్గం ముందుకు వెళుతున్న లోపట తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 24 గంటల్లో ఏదైతే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందో ఉచిత బస్సు ప్రయాణం పూర్తి చేయడం పూర్తి చేయడం ఇట్ల వరకు ఉచిత విద్యుత్ని అందించడం జరిగింది ఈ దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రైతులకు రుణమాఫీ చేసినటువంటి ఘనత ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వారి మంత్రివర్గానికి చెందుతుంది అదేవిధంగా రైతు భరోసా ద్వారా మరి ఎకరానికి 6000 ప్రతి పంటకు ఇచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం వస్తే మన నీళ్లు మన నిధులు మన నియామకాలు వస్తే అయినటువంటి తెలంగాణ ప్రజలకు మరి ముఖ్యంగా బలిదానాలు చేసుకోండి యువకులకు పదేళ్లు కేసీఆర్ పాలన నయా వంచనని జరిగింది అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 11 నెల కాల వ్యవధిలో దాదాపు 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది అదేవిధంగా బడుగు బలహీన వర్గాలు కూడా పెద్దవారు తినేటటువంటి విధంగా సన్న బియ్యం కార్యక్రమానికి కూడా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం స్వీకారం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కనీసం ఒక రేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ ఈరోజు ఇంద్రమ్మ రాజ్యం వస్తే ఏం వస్తుంది తెలియజేసినటువంటి ఈరోజు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి మధ్యతరగతి కుటుంబానికి ఒక ఆశ చిగురాషా ఏంటిదంటే రేషన్ కార్డు ఒక రేషన్ కార్డు ఉంటే మధ్యరతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ సేవలు కావచ్చు వాళ్లకు ఆదయ ధృవీకరణ పత్రం కావచ్చు బియ్యం కావచ్చు అదే విధంగా నిత్యవసరకులు తీసుకోండి అవకాశం ఉంటుంది కాబట్టి ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డులను అందించినటువంటి ఘనత ఈరోజు కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది ఇలా చెప్పుకుంటూ పోతుంటే కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రతి గడపకు ఒక సంక్షేమ కార్యక్రమానికి ఇచ్చినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి మహిళకు వడ్డీ లేని రుణాలు అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ మహిళకు కూడా వడ్డీ తిరిగే నటి కేసిఆర్ ప్రభుత్వం ఎక్కడ అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులతోటి ఉన్నటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మాట తూచా తప్పకుండా ముందుకు వెళ్తున్న తరుణంలో గ్రామ ప్రజలందరికీ కూడా చేతులు జోడించి మీ అందరికీ విజ్ఞప్తి చేస్తానన్నారు అనుభవం కలిగినటువంటి విద్యావంతురాలు అయినటువంటి గతంలో సమర్థవంతంగా ఈ గ్రామాన్ని పాలించి ఎవ్వరి అండదండ లేకుండా స్వయంగా ఈ గ్రామాన్ని పాలించేటువంటి శక్తి కలిగినటువంటి నారీమణి ఉక్కు మహిళల గాండ్ల బాల లక్ష్మి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా అదే విధంగా పెద్దలు మాజీ శాసనసభ్యులు మృత్యుంజయం ఆశీర్వాదం తోటి అదే విధంగా సిరిసిల్ల నియోజకవర్గం ఎవరి తోడ్పాటు లేకుండా భర్త ప్రమేయం లేకుండా కొడుకు ప్రమేయం లేకుండా పాలించేటువంటి ఏకైక శక్తి కలిగినటువంటి మా మహిళా సోదరీమణి గాండ్ల బాలలక్ష్మికి మీరందరూ కూడా పెద్ద ఎత్తున మద్దతు తెలిపి అధికారంలో ఉన్నటువంటి అభ్యర్థిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గంభీరావుపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అవకాశం ఉంటుంది గాండ్ల బాలిలక్ష్మి పై పెద్దలు రాష్ట్ర మంత్రిలు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు ఆశీస్సులు ఉంటాయి కావున మేము అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కావున కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరి గంభీరావుపేట అభివృద్ధికి ఆమె తోడ్పడుతుంది వారి అడుగుజాడల్లో గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ గ్రామ పక్షాన మండల పక్షాన మీ అందరి కూడా చేతులు జోడించి గారికి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు.

## బీసీ సంఘం స్వర్ణకారుల సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ బిజెపి చేసిన ప్రేరేపిత హత్యనే

**- బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 06



వలిగొండ మండల కేంద్రంలోని బీసీ సంఘం,ఎస్సీ సంఘం, మాల మహానాడు, స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి, ఈశ్వరాచారి మృతి పై భువనగిరి చిట్యాల రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. సాయి ఈశ్వర చారి మృతి బీసీలకు నలబై రెండు శాతం బీసీలకు ఉద్యోగాలు రాజకీయ విద్యకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చి మడమతిప్పిన దాని గురించి, అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు నలబై రెండు శాతం పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్ చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీలకు నలబై రెండు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ బిజెపి పార్టీల నిర్లక్ష్యకారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపన తో కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగినది, కాలిన తర్వాత అక్కడ స్థానికులు గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగినది, నిన్న సాయంత్రం నాలుగు గంటలకు సాయి ఈశ్వర్ మరణించడం జరిగినది, ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామచందర్ అంజయ్య మాట్లాడుతూ సబండ జాతిలలో ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలా చారి, అదేవిధంగా వలిగొండ మండల మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ పల్సమ్ రమేష్‌లు మాట్లాడుతూ సాయి ఈశ్వర్ మృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు అన్నారు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సిపిఎం పట్టణ కార్యదర్శి గార్ధసు నరసింహ, బిఆర్ఎస్ నాయకులు సత్య నారాయణ, శ్రీనివాసచారి, బి సి పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్‌లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజ్యాంగపరంగా మేమెంతో ఎంతో మాకంతా రిజర్వేషన్లు కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు స్వామి, దాసోజు విఠలాచారి, సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు, శ్రీనివాస చారి, శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా వారి విగ్రహానికి నివాళులు

**- మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు..**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 6:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారి 69వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి, భారత రాజ్యాంగానికి ప్రాణంపోసిన అపరమేధావి, భారతరత్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, ఆయనకివే మా ఘన నివాళులు అని పేర్కొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన కార్యక్రమము లో పాల్గొని అక్కడ కుడా డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమములో అన్నభిమోజు నాగార్జున చారి, ఎండి.మగ్దుం పాషా, ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్, ఎండి.షోయబ్, మన్నెం శ్రీనివాస రెడ్డి, పందిరి వేణు, తిరుమలగిరి వజ్రం, యర్రమళ్ళ దినేష్, దైద వెంకటేష్, తిరందాస్ విష్ణు, గంగుల బిక్షం, ఎలుగుబెల్లి నాగరాజు, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, సుదీర్.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ సంఘం ఎస్సి వెల్ఫేర్ ఉద్యోగులు సభ్యులు. పేరుమళ్ల కుమారి, మర్రి జోజి, కోడిరెక్క శౌరి, దైద కిరణ్ కుమార్, పోలేపాక. సురేందర్, దైద. సంజయ్ కుమార్, నందిపాటి. నరేష్, అవిరెండ్ల సందీప్ కుమార్, దైద. శరత్ కుమార్, దైద శ్రీకాంత్, దైద సాయినాథ్, దైద పవన్, దైద గోపి, దైద. గణేష్, కొత్తపల్లి సైదులు కొత్తపల్లి భాస్కర్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, కే శంకరయ్య, ఎస్.కె గౌస్, దైద సంపత్, కేసరపు శంకర్, మాజీ కౌన్సిలర్ దైద వెంకయ్య, విహెచ్పిఎస్ నాయకులు, అహ్మద్ ఖాన్ చైతన్య రెడ్డి, వజ్జగిరి. విజయ్, కత్తుల అవినాష్, ఉబ్బపల్లి రాజు, కందిగంటి విష్ణు, కత్తుల మని, గణేష్, దైద రాందాస్, కేసరపు శ్రీను, ఉబ్బపల్లి నాగేష్ ఉబపల్లి ఎల్లయ్య, బొంగరాల వెంకటయ్య, బిజెపి నాయకులు ఎడ్ల రమేష్, గూడూరు శ్రీనివాస్, దైద రవిబాబు, కర్ణాకర్, దైద రవి, ఎమ్మార్పీఎస్, డీఎస్పీ నాయకులు. తరి ఎల్లయ్య రాజశేఖర్, రెమిడాల వెంకటేష్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి

**- కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరిబాబు మాదిగ.**

చిలుకూరు డిసెంబర్ 06: ( తెలంగాణ పత్రిక )



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల సాక్షిగా కర్ల రాజేష్ చిత్ర పటానికి పూలమాల వేసి నిరసన తెలిపారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి బాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుపెల్లి అనిల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శేషం కిరణ్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ. కర్ల రాజేష్ పై ఏ ఫిర్యాదు లేకుండా ఆకారణంగా నాలుగవ తారీఖున అదుపులోకి తీసు కొని ఎనిమిదో తారీకు వరకు ఉదయం చిలుకూరు స్టేషన్ రాత్రి కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఇల్లీగల్ కస్టడీలో తనపై పిటిషన్ లేకుండా ఉంచి చిత్రహింసలకు గురి చేసిన చావుకు కారణమైన చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సిఐ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని సర్వీసు నుండి రిమూవ్ చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేశారు, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల తరపున వేలాదిమందితో ఈనెల 22 న జరిగే కర్ల రాజేష్ సంతాప సభ ర్యాలీకి తరలిరావాలని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్, ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు భాలచందర్, ఎం ఎస్ పి జిల్లా నాయకులు మేరిగ రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు కంపాటి రంజిత్, జిల్లా శ్రీను, మల్లేపంగు అశోక్, నందిగామ లచ్చయ్య, నెలమర్రి రాములు, మాతంగి సైదులు, కందుకూరి శ్రీను, ముదిగొండ చిరంజీవి, ముదిగొండ నాగయ్య, గజ్జి సైదులు, బండ్ల రాములు, మల్లెపంగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం డా. బి.ఆర్.అంబేద్కర్ పోరాటం మరువలేనిది

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్**

జగిత్యాల పట్టణం, డిసెంబర్ 6, (తెలంగాణ పత్రిక):



అణగారిన వర్గాల కోసం డా. బి. ఆర్. అంబేద్కర్ పోరాటం మరువలేనిదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ కొనియాడారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప పండితులుగా, సామాజిక సంస్కర్తగా చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన సిద్ధాంతాలను ఆచరిస్తూ ముందుకు సాగడమే మనం ఆయనకు అర్పించగలిగే నిజమైన నివాళని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏం ఓ సత్యనారాయణ , సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్, రమేష్ సుజాత, డీపీఓ రవీందర్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జ్యోతి, సాగర్ రావు హెల్త్ ఎజుకేటర్ భూమేశ్వర్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజేశం ఏ, శ్రీధర్ , రాంకుమార్, సూపర్వైజర్లు మురళీధర్ , శ్యామ్ , వంశీ, శ్రీనివాస్ , అజర్, శరత్, లవకుమార్, హరీష్ జ్యోషి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

సంగారెడ్డి డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి జిల్లారాయికోడ్. మండల పరిధిలో నీ వివిధ గ్రామాలలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డా. బి ఆర్ అంబెద్కర్ గారి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎమ్మార్వో నరేష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వివిధ పార్టీల నాయకులు కలిసి బాబాసాహెబ్ జాతికి అందించిన సేవలను, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. వారి అందించిన స్ఫూర్తి, త్యాగనిరతి ని కొనియాడారు.



## కాంగ్రెస్ తో సిపిఐ పొత్తు



ములకలపల్లి డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

ములకలపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ములకలపల్లి మండలంలోని 20 పంచాయతీలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేయనున్నట్లు సిపిఐ రాష్ట్రనాయకులు నరాటి ప్రసాద్ ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ తెలిపారు. మండలం లోని సిపిఐ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి సిపిఐ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండలంలోని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో ములకలపల్లి మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ కరుటూరి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు శనగపాటి అంజి,గాడి తిరుపతిరెడ్డి, సిపిఐ నాయకులు పువ్వాల లలితారావు, నరాటి రమేష్, అనుమోలు సాయి, కాంగ్రెస్ సిపిఐ నాయకులు అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా గద్వాల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన శ్రీమతి సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ గద్వాల్ తాలూకా ఇన్చార్జి జడ్పీ మాజీ చైర్మన్

జోగులాంబ గద్వాల జిల్లా ( తెలంగాణ పత్రిక)06



నవభారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ న్యాయ కోవిదుడు ప్రపంచ మేధావి భారతదేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించినటువంటి నాయకుడు భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి కర్షక కార్మిక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా స్థానిక గద్వాల పట్టణంలోని డిఎస్పీ ఆఫీస్ ముందున్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన శ్రీమతి సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ గద్వాల్ తాలూకా ఇన్చార్జి జడ్పీ మాజీ చైర్మన్ గారు వారి వెంట మాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు జమ్మిచెడు ఆనందు ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కే టి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 19 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిమ్మాజీ వెంకటస్వామి గద్వాల్ తాలూకా మాల మహానాడు అధ్యక్షులు వేణుగోపాల్ మేస్త్రి కృష్ణ బిల్డర్ రామకృష్ణ రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## అంబేద్కర్ రాజ్యాంగం దేశానికి దిశా నిర్దేశం చేస్తుంది ఎమ్మెల్యే జారే

**- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే మనందరికి సమాన హక్కులు లభిస్తున్నాయి ఎమ్మెల్యే జారె**



తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 6

సమాజంలోని ప్రతి వ్యక్తి సమానత్వం న్యాయం విద్య అభివృద్ధి పొందాలన్న మహెూన్నత లక్ష్యంతో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌గారి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆది నారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం విద్య ఉపాధి ఆర్థిక స్వావలంబన హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికి దిశానిర్దేశం చేస్తుంద న్నారు అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్69వ వర్ధంతిని శనివారం అయిజలో ఘనంగా నిర్వహించారు

జోగులాంబ గద్వాల జిల్లా ( తెలంగాణ పత్రిక)06



అయిజ పట్టణ అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజా సంఘాల మరియు కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, నాయకులు, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువత రాజ్యాంగా నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్థానిక నెహ్రూ పార్కును సందర్శించిన నెహ్రూనగర్ విద్యార్థులు



సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 06, తెలంగాణ పత్రిక

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా నెహ్రూ పార్క్, పోలీస్ స్టేషన్ మరియు రైతు బజార్లను సందర్శించడం జరిగింది. స్థానిక నెహ్రూ పార్కులో విద్యార్థులు పార్కులోని రకరకాల ఆట వస్తువులతో ఆడుతూ, ఆనందంగా గడపడం జరిగింది. అలాగే పార్కులోని వివిధ రకాల మొక్కలను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆనందించడం జరిగింది.తరువాత పోలీస్ స్టేషను సందర్శించి పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కౌంటర్, రికార్డుగది,లాకప్ గదులను గురించి పోలీసు అధికారులను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతు బజార్ సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాసాల హరిప్రసాద్ ఉపాధ్యాయులు నందిని, లావణ్య, రజిత, వేద ప్రకాష్ జోషి, ప్రవళిక, చందన, కరుణ పాల్గొన్నారు.

## జోహార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

పాపన్నపేట, ప్రతినిధి డిసెంబర్ 06:( తెలంగాణ పత్రిక)



ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా మల్లంపేట లోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్య క్రమంలో బహుజన నాయకులు మాట్లాడుతూభారత స్వాతంత్ర సమర యోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుడికి ఇవే మా ఘన నివాళులు అని, ఆ మహానీయుని ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ కిషోర్.దినకర్. లక్ష్మణ్, అనిల్,దేవదాస్ మరియు కొత్తలింగాయిపల్లి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి చిట్యాల సునీత నీ ఆశీర్వదించండి



మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 06:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్యాల సునీత దానియేల్ ప్రచారంలో భాగంగా మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఎన్నో మాయమాటలు చెప్పి ఏఒక్కటి హామీని నెరవేర్చలేదని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో అనేక మంది పేదలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఇందిరమ్మ కాలనీనే ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, ఇప్పుడు రేవంత్ పాలనలో ప్రజా ప్రభుత్వం లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తుందని, రోబోయే రోజులలో రెండవ విడతలో భాగంగా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేయించి గ్రామంలో ఇల్లు లేని ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా బాధ్యత తీసుకుంటానని, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, సన్నబియ్యం, రెండు లక్షల రుణమాఫీ, ఈ యొక్క పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని వారు అన్నారు. మన గ్రామంలో మహిళలకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, కుల, మత తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరికి అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పట్ల గ్రామ అభివృద్ధికీ కృషి చేస్తానని, మీ బిడ్డగా నన్ను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని, కల్వలపాలెం గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి చిట్యాల సునీత దానియేలు గ్రామస్తులను కోరారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం.

- గ్రామ అభివృద్ధి గురించి గ్రామ ప్రజలతో ముచ్చటించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పులిపలుపుల రాములు గౌడ్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబరు 6.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాబు ఎల్లయ్య గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచి అభ్యర్థి పులిపలుపుల రాములుగౌడ్ గ్రామంలోనిగ్రామ ప్రజలను ప్రచారం లో భాగంగా కలుసుకునారు ప్రధాన సమస్యల గురించి చర్చించినారు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మీ ఓటు ద్వారా ఆశీర్వదించి గెలిపిం చాలని ప్రతి ఒక్కరిని కోరినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యకర్తలు యూత్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పాపని రూపాదేవి రవీందర్

ఆత్మకూర్: డిసెంబర్ 06, (తెలంగాణ పత్రిక):



బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆత్మకూరు గ్రామానికి చెందిన పాపని రూపాదేవి రవీందర్ శనివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, గ్రామంలో నిరుపేదలు, వితంతువులు, వృద్ధులు పింఛన్కు అర్హులై ఉండి పింఛని అందని వారికి తాత్కాలిక ఉపశమనం కింద నేలకు 500 రూపాయల చొప్పున జీవన భృతి అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా మహిళలకు కుట్టు మిషన్ల ద్వారా టైలరింగ్, మగ్గం వర్క్స్, నేర్పుతూ మహిళలకు సొంత కూచికత్తు మీద బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తానన్నారు. యువకులకు వ్యాపారం చేసుకోవడానికి, లేదా ఆటోలు నడపడానికి కోసం బ్యాంకుల ద్వారా సొంత పూచికత్తుపై సబ్సిడీ రుణాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఆత్మకూరు గ్రామంలో కోతుల బెడద, లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా బ్రాహ్మణపల్లి రోడ్డుకు చెట్లు, ఇప్పలకుంట రోడ్డుకు గుంతలు పూడ్చి సరి చేస్తానని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు ఆపదలో ముందుండి ఏ సమస్య వచ్చినా తీర్చే విధంగా కృషి చేస్తామన్నారు. వ్యవసాయ భూములకు వెళ్లడానికి ప్రత్యేక నిధులతో రోడ్లు వేయిస్తానని పేర్కొన్నారు. ప్రజలలో ఒకరినై అహర్నిశలు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ప్రతినబూనారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ప్రజలు అక్కున చేర్చుకొని సర్పంచిగా గెలిపించాలని అభ్యర్థించారు.

# మహమ్మద్ ఖాసింకు మాతృమూర్తి వియోగం

- మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసీం, హచ్య నాయక్ కుటుంబాలను పరామర్శించిన భారస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 06.(తెలంగాణ పత్రిక ప్రతినిధి):





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల మాజీ జడ్పీటీసీ ఖాసీం మాతృ మూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా మట్వాడ గ్రామం హనుమాన్ తండా కు చెందిన హత్య నాయక్ ఇటీవలే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న, మహబూబాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలో కవిత హుటాహుటిన బయలుదేరి, గూడూరు మండలం మట్టేవాడ వారి స్వగ్రామానికి వెళ్లి, ముందుగా మాజీ జెడ్పిటిసి ఎండి. ఖాసింను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తధానంతరం మట్టేవాడ గ్రామం హనుమాన్ తండా గ్రామ పంచాయతీకి చెందిన హచ్య నాయక్ స్వగృహానికి బయలుదేరి వెళ్లి, వారి చిత్రపటానికి పూలు సమర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని గుండె ధైర్యాన్నిచ్చారు. వారి వెంట భారాస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, మంగ్య నాయక్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాల పేరు దందాలు మాత్రం జోరు

- బండారి లేఅవుట్లో సంక్షేమ సంఘాల ముసుగులో దందాలు
- 15 ఏళ్లగా అవకతవకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6:





MEMBERSHIP:-

All registered Flat owner of "BHANDARI LAYOUT SANKSHEMA SANGHAM NIZAMPET"shall automatically be the members of the "BHANDARI LAYOUT SANKSHEMA SANGHAM NIZAMPET" in accordance with Telengana Societies Registration Act, 2001.

In the event of the death of a member, the membership shall be transferred to the legal heir of the member.

In the event of sale of flat the new owner shall become a member in place ex-owner by paying the applicable adminssion fees to the association.

If any flat is let out, the onwer may nominate the tenant/resident or any other member as proxy (inwriting) to represent in all meeting if required and shall discharge all responsibilities of the member in his absence.

బండారి లేఅవుట్ 2016 వరదలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ప్రాంతం. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన కాలనీ సంక్షేమ సంఘం, నాయకులు 2015 లో ఏర్పాటు అయిన వెంటనే కొందరి చేతుల్లోకి వెళ్లి రాజకీయ లబ్ధికి వేదికగా మారిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో రూపొందించిన బైలాస్ను తుంగలో తొక్కి 'లైఫ్ టైం మెంబర్షిప్' పేరుతో ఒక్కొక్కరి నుంచి 1,000 చొప్పున దాదాపు 1,500 మందికి పైగా సభ్యుల నుండి సుమారు 15 లక్షల వసూలు చేసినా ఎలాంటి లెక్కలు చూపలేదని కాలనీవాసులు అంటున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ద్వారా వచ్చిన ఆదాయం కూడా లెక్కల్లో కనిపించకుండా పోయిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తురకచెరువు సుందరీకరణ, గుర్రపు డెక్క పేర్లతో గత కొన్నేళ్లలో 1.5 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు చూపించినా, చెరువు పరిస్థితి యథాతథంగా ఉండడం స్థానికుల అనుమానాలను తావిస్తోంది. శ్రీరాములకుంట పార్కును ఎంట్రీ టికెట్లు పెట్టి దందా కేంద్రంగా మార్చాలని చేసిన ప్రయత్నం కూడా ప్రజల ఒత్తిడితో ఆగిపోయినప్పటికీ, అక్కడ నిర్మించిన షెడ్ల నుండి ప్రతి నెలా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ మూతల నుంచి బిల్డింగ్ అనుమతుల వరకు కాలనీ ప్రతి సమస్యపై అవినీతి, అక్రమాలు గూళ్ళు కట్టినట్లుగా ప్రజలు చెబుతున్నారు. అంతేకాదు, కాలనీ సంబంధిత వాట్సాప్ గ్రూపుల్లో ప్రజలు సమస్యలు అడిగినా, అభిప్రాయాలు చెప్పినా గ్రూప్ నుంచి రిమూవ్ చేయడం ఈ నాయకుల పద్ధతిగా మారిందని నివాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 2025 వరకూ అన్ని కమిటీల్లో తామే అధ్యక్షులు, తామే సభ్యులుగా వ్యవహరిస్తూ కాలనీ పేరుతో ప్రయోజనాలు పొందిన బిఆర్ఎస్ నేతలు, ఇప్పుడు మళ్లీ ప్రజలను తప్పుదోవ పట్టించి సంక్షేమ సంఘం పదవులు దక్కించుకునే ప్రయత్నాల్లో ఉన్నారని స్థానికులు అంటున్నారు. కమ్యూనిటీ హాల్ ఆదాయం కేవలం రెండు సంవత్సరాలలోనే 15 లక్షలు అయినట్టు చెప్పబడితే, గత ఎన్నో సంవత్సరాల్లో ఎంత వసూలైందో కూడా ప్రజలకు తెలియకపోవడం పలు అనుమానాలకు కారణమవుతోంది. స్థానిక టిఆర్ఎస్ నేతల మధ్య పంపకాల వివాదం తలెత్తడంతో అసలు దందాలు వెలుగులోకి వస్తున్నాయనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. కాలనీ అభివృద్ధి పేరుతో జరిగిన ఈ అనేక అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరిపించాలి అని బండారి లేఅవుట్ నివాసి బిక్షపతి యాదవ్, అతని సహచరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా కాలనీవాసులు మేల్కొని పారదర్శకమైన, అందరికీ అవకాశం ఉండే విధంగా కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# ఉప్పల్ కాలభైరవ ఆలయములో అష్టోత్తర శత చండీ భైరవ హవన సాఫల్యం

- కాలభైరవ ఉపవాసకులు కోట ఉషారాణి బాలకృష్ణ రావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక



ఉప్పల్ కాలభైరవాలయంలో కోట ఉషారాణి బాలకృష్ణ రావు చండీ-భైరవ వుపాసకులు భైరవ ఆశీస్సులతో అష్టోత్తర శత (108) చండీభైరవ హవన సంకల్పిత కార్యక్రమమును 5-డిసెం-2025 నాడు సాఫల్యం చేశారు ఈ కార్యక్రమము నవంబర్-2024 లో బాలకృష్ణ రావు అధ్యయన చండీభైరవ మిత్రమండలి చే బహుళ అష్టమి నాడు ప్రారంభించబడింది నెలకి రెండు హవనంగా ప్రారంభించిన కార్యక్రమం నెలలో పది హవనం నిర్వహించుకుంటూ సంవత్సరం కాలం లో అష్టోత్తర శత (108) శుక్రవారం డిసెంబర్ 5న పరిపూర్ణం చేశారు. భైరవ అనుగ్రహం తో క్లిష్టమైన గణపతి-గురుదేవ-నాగసూక్త-సిదకుంజిక-చండీనవఅవర్ణ-అష్టభైరవ-భైరవపశుపత సంపుటిత నిర్వహించడ మైనది అనంతరం చండీ భైరవ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదిత్య కోట ఉషారాణి బాలకృష్ణ రావుకు పాద పూజ చేసి సన్మానం చేశారు అనంతరము కాలభైరవ ఆలయ కమిటీ సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కొలను చంద్రశేఖర్ ఆజాద్ రావుల రాజు నవీన్ హరీష్ బీ మహేందర్ యాదవ్ అచ్యుత్ అధిక సంఖ్యలో భక్తులు కాలభైరవ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలన్న పిలుపు

ఇల్లంతకుంట, డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అంబేద్కర్ సంఘ సభ్యులు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాణం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జనరల్ స్థానాలలో పోటీలో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి

**- రిజర్వేషన్ల పై 50 శాతం ఉన్న పరిమితిని ఎత్తివేయాలని బీసీల ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 6:(తెలంగాణ పత్రిక):-

రిజర్వేషన్ల పై ఉన్న 50శాతం పరిమితిని ఎత్తి వేయాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ డిసెంబర్ 15,16 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొ న్నారు. చల్లో ఢిల్లీకి సంబంధించినటువంటి గోడ పత్రికలను స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని లింగంగౌడ్ బీసీలకు పిలుపునిచ్చారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో 42% బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచన కు



గురిచేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని,నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదు బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17శాతం కు తగ్గించి మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిల బడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి తెలంగాణ నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని జాజుల పిలుపునిచ్చారూ. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత జ్వాలా వెంకటేశ్వర్లు, దోనేటి అశోక్ ఎస్పీ నాయుడు తాళ్లపల్లి విజయ్, చిత్రం ఉమా, విజయలక్ష్మి, మమత, జ్యోతి, శ్రీలత, ఉష, శ్రీనివాస్, శివ, సందీప్, నాగయ్య, రాంబాబు, ప్రభంజన్, సునీల్, వెంకటేశ్వర్లు, క్రాంతి, లవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గణపవరం గ్రామం అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి బల్గూరి స్నేహ

**- యువతరమా ఒక్కసారి ఆలోచించు మన గ్రామ అభివృద్ధికై మీ స్నేహ అక్క**

**- గణపవరం గ్రామంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే నా లక్ష్యం**

**- గ్రామ ప్రజలారా ఒక్కసారి మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి.**

కోదాడ : డిసెంబర్ 06(తెలంగాణ పత్రిక)

మీ మద్దతు నా బలం నీ అభివృద్ధి నా బాధ్యత మన గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుకుం దాం అనే ఆశయంతో కాంగ్రెస్ రెబల్ గణపవరం సర్పంచ్ అభ్యర్థిగా బల్గూరి స్నేహ ప్రతి ఇంటి



గడపగడపకు ప్రతి ఇంట్లో అక్షరం, ఆరోగ్యం, అర్థికాభివృద్ధి నా లక్ష్యంగా ప్రచారంతో ముందుకు సాగుతున్న రెబల్ సర్పంచ్ అభ్యర్థి స్నేహ కు గ్రామ ప్రజలు మీ అమూల్యమైన విలువైన ఓటు హక్కును ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి మన గ్రామ అభివృద్ధికై ఒక్కసారి ఆలోచించి నన్ను గెలిపించగలరని మనసారా కోరుకుంటూ మీ ఆడబిడ్డ అయినా మన గ్రామ అభివృద్ధికై నా ఆశయం సాధనకై నన్ను మీ ఒక్క ఓటు వేసి గెలిపించగలరన్నారు. వారి వెంట ప్రచారంలో సానికొమ్ము తరుణ్ కుమార్ రెడ్డి, శాంకోరి గురువయ్య, గాయం కరుణాకర్ రెడ్డి, పోశం కృష్ణయ్య, మంచురి చెన్నారెడ్డి, అమరబోయిన లక్ష్మయ్య, గణ మూర్తి జానీ పాషా, శ్రీనివాస చారి, ముసిని శ్రీనివాస్, పిడమర్తి కాంతారావు, బండి చిన్నకోటయ్య, పెదమర్తి అబ్రహం, బండి మధు, పిడమర్తి రాంబాబు మరియు మహిళలు పెద్దలు తదితరులు యువకులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**- డివిజన్ మండల మాల సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో....**

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 6.

కోటగిరి మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బీహార్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు డివిజన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ వర్ధంతి సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల మహోన్నతునికి పాటుబడిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పాటు పడాలని వారు అన్నారు ఆయన దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ పలు గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులు నివాళులు అర్పించారు. నిమ్న వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు సమాన హక్కులకు సమాజంలో అందరకు ఉండే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు ఓటు హక్కు ఆయన ద్వారానే వచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ మాల సంఘ అధ్యక్షులు మీర్జాపూర్ చిన్న



సాయన్న మండల అధ్యక్షులు దండు భూమేష్ పాల గంగారం బ్యాగరి రాములు గోపాలకృష్ణ మాజీ సర్పంచ్ బర్ల గంగారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కన్నం దావులయ్య మండల నాయకులు కన్నం శ్రీనివాస్ పేగులాలయ్య మైనార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీమైనార్టీ కార్యదర్శి వహీద్ హుస్సేన్ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి శరణాలు జై శ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిన నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

నారపల్లి లోని నల్ల మల్లారెడ్డి కాలేజీలో చదువుతున్న అయ్యప్ప స్వామి మాల వేసుకున్న విద్యార్థులు పై కాలేజీ యాజమాన్యం వ్యవహరించిన తిరుకు నిరసనగా మేడ్చల్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీని ముట్టడించడం జరిగింది కాలేజీ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మోహరించిన వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు యాజ మాన్యాన్ని నేరుగా ప్రశ్నించడానికి కాలేజీ లోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయగా అక్కడ ఉద్వేగపూరిత వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా పోలీసుల బీజేవైఎం కార్యకర్తల మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుందికాలేజీ ప్రాంగణం ధ్వంసంలోపలికి దూసు కెళ్లిన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ యాజమాన్యం తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు గతంలో కూడా నల్ల మల్లారెడ్డి కాలేజీలో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించిన సిబ్బందిపై యాజమాన్యం వేటు వేయాలని పిలుపునిచ్చారు చివరిగా బీజేవైఎం హిందూ సంఘాల ఒత్తిడికి తల్లొగిన యాజమాన్యం సంఘటనకు కారణమైన ప్రిన్సిపల్ రమేష్ ని పిలిపించి అయ్యప్ప స్వాముల ముందు బహిరంగ క్షమాపణ చెప్పించడం జరిగింది ఇక ముందు కాలేజీలో హిందూ వ్యతిరేక కార్యక్రమాలకు పాలు పడకుండా చూసుకుంటామని అయ్యప్ప స్వామి మాల వేసుకున్న కాలేజీలోకి అనుమతిస్తామని కాలేజీ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర స్టడీ సర్కిల్ కన్వీనర్ కన్నెబోయిన రాము యాదవ్ హిందూ జేఏసీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు గీతారం గారు జిల్లా జనరల్ సెక్రెటరీ గోన శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ గోంగుల్ల బాలేష్ సెక్రటరీ జైపాల్ రెడ్డి ఘట్కేసర్ మండల అధ్యక్షులు బసవరాజ్ గౌడ్ పీర్జాదిగూడ కార్పొరేషన్ ఈస్ట్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి బీజేవైఎం బీజేపీ విహెచ్పి బజరంగ్దళ్ ఎబివిపి హిందుత్వ సంఘాలు,విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కులు గౌరవం స్వేచ్ఛ కోసం పోరాడటం యువమోర్చా ధర్మమని, భవిష్యత్‌లో విద్యార్థులపై అన్యాయాలు జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని, ఇలాంటి చర్యలకు కఠినంగా ప్రతిస్పందిస్తామని మేడ్చల్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి హెచ్చరించారు

# సర్పంచ్ అభ్యర్థిగా ఉగ్గే మౌనిక ఏకగ్రీవం

పరకాల డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా గీసుకొండ మండల చంద్రయ్య పల్లె గ్రామంలో ఉగ్గే మౌనిక సర్పంచ్ అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే గీసు కొండ మండల చంద్రయ్య పల్లె గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది, 1 వార్డు నెంబర్ పుప్పాల శీను 2 ఆకుల రామయ్య 3 నాగారం దివ్యభారతి 4 కుక్క ముడి సమ్మయ్య 5 మందాటి శ్రీదేవి 6 గోపతి జ్యోతి 7 మైదాం శెట్టి దామోదర్ 8 పల్లికొండ మౌనిక. ఆ గ్రామ ఏకగ్రీవం చూసి గీసుకొండ మండల ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రచార జోరుని పెంచిన మల్చలం లక్ష్మీ లింగం.

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 06 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్చలం లక్ష్మి లింగం శనివారం నాడు ఇంటింటికి తిరిగి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఒక్కరిని కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే చౌదరిగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరుడా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మిని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగ శనివారం శ్రీదేవి నాట్యాలయ గురువుశ్రీదేవి అరుణ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది జతిస్వరం గణేశా పుష్పాంజలి డోలాయంచాల మహాదేవ కృష్ణం కలయసఖి మూషిక వాహన మహాగణపతిమ్ పరమపురుషుడు పదం జావళి దశావతరాలు మొదలైన అంశాలను ప్రహర్షితా అన్విత కీర్తిక మనుశ్రీ యాషిక ప్రణతి పూర్విక ఖ్యాతి ధన్విత గీతికా వాసుకి మోక్షారెడ్డి ఇషాన్వి మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. రామకృష్ణ ఆచార్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డ్ మెంబర్ ప్రచారంలో దూసుకుపోతున్న కొర్లపాటి చిరంజీవి

ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసెంబర్ 6 (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా చింతకాని మండలం: రామకృష్ణాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాదే నాగలక్ష్మి, 3వ వార్డు మెంబర్ గా కొర్లపాటి చిరంజీవి గౌను గుర్తుపై పోటీ చేస్తున్నారు సర్పంచ్ అభ్యర్థి మూడో వార్డు మెంబర్ కొర్లపాటి చిరంజీవి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేసి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని రామకృష్ణాపురం గ్రామ ప్రజల కు సర్పంచ్ అభ్యర్థి వార్డు మెంబర్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

# రామకృష్ణ కాలనీ 8వ వార్డులో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటన

(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)డిసెంబర్-6



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 8వ వార్డు ఉపజ్ఞ హెూమ్స్ లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం 8వ వార్డు సమస్యల గురుంచి తెలుసుకోవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 8వ వార్డు సమస్యలు,రోడ్లు,లైట్లు,నీళ్ళకు ఇబ్బంది లేకుండా,డ్రైనేజీ సమస్యలు కానీ వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న,మనం పరిష్కరించు కోవాలంటే,స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో రామకృష్ణ కాలనీ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా దావు సుజాత సంపత్ రెడ్డి గారిని,కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు అభ్యర్థిగా మాచర్ల అంజయ్య గౌడ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అప్పుడే మన వార్డు సమస్యలు పరిష్కరించు కుంటామని తెలిపారు.మన ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,కల్యాణ లక్ష్మి,మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం,వృధాప్య పింఛన్లు,రైతులకు వడ్డీలేని రుణాలు, అర్హులకు 200ల యూనిట్ల ఉచిత కరెంటు, రేషన్ కార్డుదారులకు ఉన్న వారికి సన్న బియ్యం,అర్హులైన ప్రజల అందరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మీ అమూల్య మైన ఓటు వేసి గెలిపించుకోగలరని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా



భీమారం, డిసెంబర్ 6, తెలంగాణ పత్రిక:

భీమారం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి అయిన ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నమి చంద్ స్థానిక సర్పంచి ఎన్నికల్లో పోటీచేశారు. గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రతి వాడకు ఏ సమస్య ఉన్న అన్ని విధాలుగా సమస్యలు పరిష్కారానికై అహర్నిశలు కృషి చేస్తానని అదేవిధంగా త్రాగునీరు, డ్రైనేజీలు, లైటింగ్ వంటి అనేక సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని ప్రజలు ఈసారి బీసీ వాదం బలంగా ఉన్నందున బీసీ బిడ్డ అయిన నన్ను ఆశీర్వదించాలని అదేవిధంగా ఆశీర్వదించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని శాలువాతో సత్కరిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు అయన ప్రజాసేవ పట్టుదల నగరాభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో భవిష్యత్ కార్యాచరణపై సుస్థిర నిర్ణయాలు తీసుకోనున్నట్లు విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి కొల్తూరి మహేష్ మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా యూత్ అధ్యక్షులు ప్రభు రాజశేఖర్ సతీష్ మల్లం వెంకటేష్ గౌడ్ మధుసూదన్ రెడ్డి జోసెఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించాలి డీఎస్పీ నాగేంద్రచారి

–ఇల్లంతకుంటలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఇల్లంతకుంట డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక :



పంచాయితీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ నాగేంద్రచారి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు కందికట్కూరు గ్రామం పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రజలలో ఆత్మస్థైర్యం నింపడం, శాంతిభద్రతలను కాపాడడమే ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశమన్నారు. మద్యం, నగదు లేదా ఇతర ప్రలోభాల ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేసినట్లయితే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మొగిలి, ఎస్ఐలు అశోక్, ఉపేంద్రచారి తో పాటు, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..... ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 6:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు భారతదేశ రాజ్యాంగ నిర్మాత డా,,బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు కుందూర్ జై వీర్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించబడింది. డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలను, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను గుర్తు చేసుకుంటూ సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 6 ( తెలంగాణ పత్రిక )

ఇటీవల నూతనంగా ప్రారంభించిన టువంటి పెద్ద పెల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు(క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు, అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని



సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ,




సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలన్నారు.

## బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

-పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ చౌరస్తాలోని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్ర పటానికి రాజీవ్ నగర్, కైలాసగిరి కాలనీలలోనీ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహానీయుడుబి.ఆర్.అంబేద్కర్ ఈ దేశ సామాజిక వ్యవస్థ ఆధారంగా నిరుపమాన అధ్యయనంతో



జాతీయోద్యమ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించాడు. అంబేద్కర్ సేవలు ఆలోచనలు మానవ మర్యాద కోసం అంతరాల్లేని సమాజం కోసం దోపిడీ పీడనలు లేని వ్యవస్థ కోసం నిర్విరామ కృషి చేశారని అన్నారు రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణపై అంబేద్కర్ అభిప్రాయాలు



ఏర్పాటుచేసిన ప్రకరణ 3 తెలంగాణ రాష్ట్ర పోరాటానికి తాత్విక సమర్థనను ఇచ్చాయని, రాష్ట్ర సాధనలో ఆయన భాగమయ్యారని అన్నారు. ఆయన దేశ ప్రజలందరికీ ఆదర్శం అని, ఆయన ఆశయాల సాధించే దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాకాల ఎల్లయ్య యాదగిర అశోక్ రెడ్డి శ్రీనివాస్ బాలరాజు సామ్ సన్ రామ్ దాస్ నాయక్ రాజు యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే స్వగ్రామం తాటి సుబ్బన్నగూడెంలో సర్పంచ్ ఏకగ్రీవం

-పటిష్టమైన నాయకత్వానికి నిదర్శనం, బీఆర్ఎస్ సర్పంచ్ ఏకగ్రీవం

తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 6

అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట(మండలం),తాటిసుబ్బన్నగూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ, బీఆర్ఎస్ పార్టీ తమ పట్టును మరోసారినిరూపించుకుంది. అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు స్వగ్రామమైన తాటి సుబ్బన్నగూడెంలో సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సవలం స్వాతి గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా పార్టీకి ఘన విజయాన్ని అందించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై అచంచలమైన విశ్వాసం ఈ ఏకగ్రీవ



ఎంపిక అనేక అంశాలను స్పష్టం చేస్తోంది,మెచ్చా నాగేశ్వరరావు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హోదా, మరియు ఆయనపై స్వగ్రామ ప్రజలకున్న అపారమైన విశ్వాసాన్ని ఈ ఏకగ్రీవం ప్రతిబింబిస్తుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధిని గుర్తించి, గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి అభివృద్ధి వైపు తొలి అడుగుగా ప్రజలు ఏకగ్రీవ పాలనకు పట్టం కట్టారు. పోటీకి తావు లేకుండా, ఐక్యతతో బీఆర్ఎస్ అభ్యర్థిని ఎన్నుకోవడం ఆ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకున్న బలమైన క్యాడర్, అసాధారణ పట్టును మరోసారి తెలియజేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న

-సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి.

-బీజేపీ అభ్యర్థులను ఓడించాలి,లౌకిక శక్తులను గెలిపించండి

-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపు

సదాశివపేట,డిసెంబర్ 6, (తెలంగాణ పత్రిక )

సంగారెడ్డి జిల్లాలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సిపిఎం బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా పంచాయతీ సభ్యులుగా గెలిపించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులను ఓడించాలని ,లౌకిక ప్రజా తంత్ర శక్తులను గెలిపించాలని అన్నారు. సదాశివపేట్ మండల కేంద్రంలో ఈ రోజు జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సదాశివపేట్ మండలంలో



ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సిపిఎం అభ్యర్థులను పంచాయతీ సభ్యులుగా ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించిందని పోరాటాల ఫలితంగానే భూ నిర్వాసితులకు నష్టపరిహారం డబ్బులు పలుచోట్ల అందాయని అన్నారు. ఇండ్లు ఇళ్ల స్థలాలు భూ సమస్యల స్థానిక సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉపాధి కూలీల కోసం,స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో సమస్యల పరిష్కారం కోసం పనిచేయడానికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందని ఆయన అన్నారు. డబ్బు మద్యం ప్రలోభాలకు గురి చేస్తున్న నాయకులను గుర్తించి వారికి తగు బుద్ధి చెప్పాలని ప్రజల కోసం నిరంతరం పనిచేసే వారిని గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని అప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మండలం లో సిపిఎం తరపున పోటీ చేస్తున్న వార్డ్ సభ్యులను గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్, భూషణం, ఏషోబు, నర్సిములు, మహేష్,కయ్యుం, ఆంజనేయులు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకి కృషిచేద్దాం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖా మంత్రి సామాజిక న్యాయ పోరాట ముఖచిత్రం అనదగిన డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో నిర్వహించారు ఎన్ఎస్ఎస్ రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ సిబ్బంది విద్యార్థులు కలిసి డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో పుష్పాంజలి ఘటించారు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అంబేద్కర్ అందించిన వరాలని మనమంతా అంబేద్కర్ ఆశయ సాధనకి కృషిచేద్దామని ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ పేర్కొన్నారు రాజనీతిశాస్త్ర అధ్యాపకులు పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ కులం పునాదులపై దేశం జాతి నిర్మాణం చేయలేమని పేర్కొంటూ కళాశాల గ్రంథాలయం



కోసం అంబేద్కర్ రాసిన కులనిర్మూలన పుస్తకాలను బహుకరించారు మహిళా సాధికారతా విభాగం సమన్వయకర్త డా. ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ మహిళల పురోభివృద్ధితో సమాజ అభివృద్ధిని కొలమానం చేసిన అంబేద్కర్ పూజనీయుడన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధి అంటే పౌరుల నైతికాభివృద్ధి మాత్రమేనన్న అంబేద్కర్ వ్యాఖ్యలను గుర్తుచేసారుడా. జి. తిరుపతయ్య,



డా. ఆర్ చంద్రసాగర్, డా. వి. శ్రీనివాసరావు తదితర వక్తలు ప్రసంగించారుసరైన కార్మిక చట్టాలను మహిళా హక్కులను సాధించిన మహనీయుడిగా కీర్తించారు ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ కుమార్ డా. పి. వెంకటేశ్వర్లు నందకిషోర్ తదితరులు పాటలు పాడారు. అంబేద్కర్ రాసిన పుస్తకాలపై పుస్తక సమీక్ష పోటీని ప్రకటించారు జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సీతక్క

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబరు 6. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, ములుగు నియోజకవర్గం, కొత్తగూడ మండలం రౌతు గూడెం గ్రామానికి చెందిన, 30 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు రాజీనామాలు చేసి, మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని సాదరణంగా ఆహ్వానించి, కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. వారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధినీ చూసి మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, వజ్జ అక్షయ్ వర్మ, ఉప సర్పంచ్ గుగులోత్ రాజు నాయక్, గూగులోత్ వీరన్న నాయక్, ఆంగోత్ శ్రీను, గుగులోత్ రవి, ఆంగోత్ కిషన్, విజయ్, మలోత్ రమేష్, భూక్యా స్వామి, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో కొనసాగుతుంది

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 6(తెలంగాణ పత్రిక) ప్రతినిధి....



జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశలుగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో, మొదటి దశ పోలింగ్ పూర్తయిన గ్రామ పంచాయతీలకు వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (MCC) ఎత్తివేయబడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకు గ్రామీణ ప్రాంతాలన్నింటిలో MCC కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. మొదటి మరియు రెండవ దశల్లో ఎన్నికైన అభ్యర్థులు సహా ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. MCC ఉల్లంఘించినట్లయితే, సంబంధితులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తమ పరిధిలోని గ్రామపంచాయతీలలో ప్రజలకు చివరి దశ ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పుల్గర్ చర్లలో పౌర్ణమి ధ్యానోత్సవం శ్రీ చక్ర పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ఆత్మశాంతి కోసం ప్రత్యేక ధ్యాన క్లాసులు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా డిసెంబర్ 06:



వీపగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలోని శ్రీ జగద్గురువు ఆదిశంకరాచార్య శ్రీ చక్ర పిరమిడ్ ధ్యాన కేంద్రంలో పౌర్ణమి నాడు ప్రత్యేక ధ్యాన క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక శక్తి, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వివరించారు. ఆమె మాట్లాడుతూ, "ధ్యానం అంటే శ్వాసపై ధ్యాస. ఎవరైనా, ఎప్పుడైనా ధ్యానం చేసుకోవచ్చు. పిరమిడ్ శక్తిని వినియోగించడం వల్ల ధ్యాన ఫలితాలు మరింత మెరుగుపడతాయి" అని తెలిపారు. ఈ ప్రత్యేక పిరమిడ్ ధ్యాన కేంద్రం శ్రీ చక్రాలు, క్రిస్టల్స్, క్రాప్ సర్కిల్స్ తో నిర్మించబడినదని, ఇలాంటి పిరమిడ్‌లో ధ్యానం చేస్తే ఎన్నో సమస్యలు తొలగిపోతాయని ఆమె చెప్పినట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. పుల్గర్ చర్లలో పౌర్ణమి అమావాస్య ధ్యాన క్లాసులను ప్రతి నెలా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెడిసిన్ చికిత్సకు తగ్గని అనేక రోగాలు ధ్యానం ద్వారా తగ్గుతున్నాయని ఉదాహరణలు చాలా మంది చెబుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ నిర్వాహకులు అశోక్ వర్ధన్ రెడ్డి, సరస్వతమ్మ, పార్వతమ్మ, మహేష్, నరసింహారెడ్డి, కళ్యాణితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమరుడైన సాయి ఈశ్వర చారి చిత్రపటనికి పూలబాలలు వేసి నివాళులర్పించిన బీసీ నాయకులు








-ఉప్పల్ చౌరస్తాలో హైవే ను దిగ్బంధం చేసి నిరసనను తెలిపిన బీసీ జేఏసీ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 6 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ చౌరస్తాలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఉద్యమం కోసం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మ బలిదానం చేసినందుకు సాయి ఈశ్వర చారిని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అలాగే ఉప్పల్ చౌరస్తాలో వరంగల్ హైవే ని దిగ్బంధం చేస్తూ మెయిన్ రోడ్డు పై బైఠాయించి నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేర్ధం భాస్కర్ గౌడ్ గజ్జెల సత్యరాజ్ గౌడ్ అంబటి జగదీష్ ముదిరాజ్ జల్లి మోహన్ గోనె శ్రీకాంత్ పుప్పాల వెంకటేశ్వర్లు గడ్డం సాయికుమార్ బాల్ చందర్ తెలంగాణ సంపత్ పిట్టల నరేష్ ముదిరాజ్ కొంపల్లి రవీందర్ సంగీ స్వామి యాదవ్ కొంపల్లి రాజ్ కుమార్ బోడ విద్యాసాగర్ నాగార్జున అశోక్ చారి కొయ్యడ ప్రసాద్ గౌడ్ సీతారాములు చారి మట్ట రమేష్ గౌడ్ కావలి నర్సింహా గుర్రాల మల్లేష్ కృష్ణ ముదిరాజ్ ధనుంజయ చారి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు



వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,06 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో బస్టాండ్ వద్ద మహనీయుల విగ్రహాల వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని తూప్రాన్ అంబేద్కర్ సంఘం నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పర్స నర్సింలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సర్గల రాములు సంఘం నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్ సత్యలింగం మన్నె శ్రీనివాస్ సామల అశోక్ ఏర్పుల లక్ష్మణ్ సర్గల నర్సింలు డీలర్ రాజు గజ్జల కృష్ణ కోర బోయిన ప్రవీణ్ సుధాకర్ దాసరి ఆంజనేయులు ప్రభాకర్ సత్తి తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన గీతా స్కూల్ తూప్రాన్ విద్యార్థిని

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,06 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా కేంద్రం లోని వెస్లీ ఉన్నత పాఠశాలలో 4,5 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని అద్భుతమైన ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. "వ్యర్థ పదార్థాల నిర్వహణ... ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం" అనే అంశంపై బి.మహతి ( తొమ్మిదవ తరగతి) తయారు చేసిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.అలాగే ..." ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ" అనే అంశంపై జరిగిన చర్చా సమూహం (సెమినార్) లో నిర్మాణాత్మక చర్చ ద్వారా పి.చిన్మయి ( తొమ్మిదవ తరగతి) జిల్లా స్థాయి తృతీయ బహుమతిని అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు,చైర్ పర్సన్ పి. ఉష,డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్,నారాయణ గుప్త,భరత్,మౌనిక,ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్,ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

నేషనల్ హెరాల్డ్ కేసులో దర్యాప్తు

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి....

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# చర్లపల్లి పంచాయతీ సర్పంచ్ గా లంబాడి అరుణ ఏకగ్రీవం

-ఉప సర్పంచ్ గా పెంటా రెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,06 (తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తి మండలం చర్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా లంబాడి అరుణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉప సర్పంచ్ గా సీనియర్ నాయకుడు పెంటా రెడ్డి ఎన్నుకోబడ్డారు చర్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా ఇండిపెండెంట్ అభ్యర్థి లంబాడి అరుణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చర్లపల్లి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి నరసింహారెడ్డి పెంటా రెడ్డి నాగిరెడ్డి మల్లారెడ్డి ధారా నరసింహారెడ్డి తెలిపారు 2019లో చర్లపల్లి గ్రామపంచాయతీ వెల్దుర్తి పంచాయతీ నుండి విడిపోయి నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డదని 2019లో కూడా చర్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా అశోక్ రెడ్డిని ఏకగ్రీవంగా గ్రామస్తులు పెద్దలు ఎన్నుకున్నామని తెలిపారు అదే క్రమంలో 2025 లో గ్రామపంచాయతీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు అలాగే వార్డు మెంబర్లుగా మల్లూరు శ్రీనివాస్ రెడ్డి మల్లూరి అనురాధ కలాల్ అనసూయ కర్రోళ్ల ప్రభాకర్ భాగీ లక్ష్మి లంబాడి రాజు హంస లను ఎన్నుకోవడం జరిగిందని గ్రామస్తులు మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి తెలిపారు.

# జగ్గారెడ్డిని కలిసిన మంత్రి శ్రీహరి



సంగారెడ్డి డిసెంబర్ 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి లోని తన నివాసంలో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి శ్రీహరిని కలిశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి గంగపుత్రులకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి శ్రీహరి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు ఏవి ఉన్నా పరిష్కరించేందుకు మంత్రం మనమే ఉన్నాం కాబట్టి ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగినది. ఈ సమావేశం ద్వారా గంగపుత్రుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఇలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీహరి హామీ ఇచ్చారు.

# ఘనంగా షేక్పేట్ లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు.

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 06 తెలంగాణ పత్రిక.




నగరంలోని షేక్ పెట్ లో అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం జంగయ్య, ప్రయాణ్ ఆశిష్ మాట్లాడుతూ యువత రాజ్యాంగా నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తో పాటు పలువురు పాల్గొన్నారు...

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

యాచారం డిసెంబరు 06(తెలంగాణ పత్రిక ):-



అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని యాచారం పోలీసులు శనివారం పట్టుకున్నారు.యాచారం పోలీస్ స్టేషన్ ఏరియాలో గ్రామ పంచాయితీ ఎలక్షన్ డ్యూటీలో భాగంగా మాల్ గ్రామంలో నిర్వహిస్తున్న పోలీసు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, అక్రమంగా తరలిస్తున్న 210 లీటర్ ల మద్యం,వాటిని తరలించటానికి వాడిన ఒక కారును స్వాదీన పర్చుకుని,మద్యం తరలిస్తున్న వ్యక్తి పై పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కథలాపూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 6



చింతకుంట గ్రామంలో వేముల రెడ్డి గారికి ప్రమాదవాసత్తు గాయం కాగా భైర మల్లేష్, దేవ్ యాదవ్ స్పందించి సానుభూతి ప్రకటించి 5000రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, అలాగే అలకుంట లక్ష్మి వాళ్ళ కూతురి కి వివాహ జరుగుతుండగా వారికీ అండగా ఉంటామని చెప్పి వారికి వివాహానికి ఆడబిడ్డ కానుకగా 5116రూపాయలు ప్రకటించారు, విరికే కాదు గ్రామంలో ఎవ్వరి పెళ్లి జరిగిన అందరికి ఇవ్వడం జరుగుతుంది అని భైర బ్రదర్స్ ప్రకటించడం జరుగుతుంది సర్పంచ్ గెలిచినా 5సంవత్సరల వరకు ప్రతి ఆడ బిడ్డకు సహాయం చేస్తామని తోలుతా ఈ పెళ్లి నుండి స్టార్ట్ చేస్తున్నామని చెప్పారు...అందరూ అందరించి భైర మల్లేశం ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది...